వాసవి వనిత క్లబ్ అధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ- నకిరేకల్

వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ పట్టణంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర కిరణ్మయి సంతోష్, ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఉప్పల వెంకటరమణ, బొల్లం శోభ కృష్ణమూర్తి, డిస్టిక్ కోఆర్డినేటర్లు రేపాల సతీష్, శివకోటి ఆంజనేయులు, బొల్లం కృష్ణమూర్తి, డిస్టిక్ జాయింట్ ట్రెజరర్ వుర శ్రీనివాస్, వనిత క్లబ్ అధ్యక్షురాలు కందగట్ల శ్వేత, కార్యదర్శి వాడకట్టు రాధిక, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో ఇద్దరు డిబార్

- 483 మంది గైర్హాజరు


నవ తెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ పరీక్షలలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడుతున్న ఇద్దరు విద్యార్థులను అధికారులు డిబార్ చేశారు. మంగళవారం నిర్వహించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష లో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో ఏర్పాటు చేసిన పరీక్ష సెంటర్ కోడ్ నెంబర్ 50009 లో మాల్ ప్రాక్టీస్ పాల్పడిన ఇద్దరు విద్యార్థులను స్పెషల్ స్క్వాడ్ అధికారులు డిబార్ చేశారు. దీంతో ఇరువురు విద్యార్థులు ఇంత వరకు రాసిన పరీక్షలు రద్దు కావడమే కాకుండా జరగబోయే పరీక్షలు కూడా రాసే వీలు ఉండదు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షకు 15207 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 14,724 మంది హాజరై 483 మంది విద్యార్థులు గైర్హాజర్ హాజరయ్యారు. అందులో 415 మంది జనవరి విద్యార్థుల ఉండగా, 68 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారు.

నేడు తెలుగు సంవత్సరాది ఉగాది

- స్వాగతం పలికేందుకు సిద్ధమైన ప్రజలు
- జిల్లా ప్రజలకు మండలి చైర్మెన్ సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి శుభాకాంక్షలు

నవ తెలంగాణ -నల్లగొండ



కొత్త కోరికలు.. కమ్మని భావాలు.. సరికొత్త వ్యూహాలకు నాంది.. జీవిత సారం షడ్రుచుల పాయసం.. పిండివంటల మాధుర్యంతో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకొనే ఉగాది పండుగకు ఊరూరా సిద్ధమయ్యారు. పంచాంగ శ్రవణంలోని లాభనష్టాలు, మధ్య తరగతి జీవనయానంలో కష్టం, సుఖం, ఆదాయ వ్యయాలకు ప్రతీకగా భావించే పండుగ ఇది. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా విచ్చేస్తున్న శోభాకృత్ నామ సంవత్సరానికి ప్రజలంతా స్వాగతం పలుకుతున్నారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా ప్రజలకు మండలిచైర్మెన్‌గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాది రోజున ఇంటిని శుభ్రం చేసుకుని పసుపు, కుంకుమలతో, పూలతో, మామిడి ఆకుల తోరణాలతో అలంకరించుకోవడం ఆనవాయితీ. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని ప్రధానంగా నివేదిస్తుంటారు. సంప్రదాయ దుస్తులను ధరించి ఉగాది పచ్చడి ఆరగించిన తర్వాత బంధుమిత్రులతో భోజనం చేయడం ఉగాది ప్రత్యేకత.

ఆరురుచులతో ఉగాది పచ్చడి...

ఉగాది పచ్చడి ఆరోగ్య ప్రదాయిని

ఆరు రుచులతో చేసేది ఉగాది పచ్చడి. దీనిని దివ్యౌషధమని చెప్పాలి. వేపపువ్వు, చింతపండు గుజ్జు, కొత్త బెల్లం, కొబ్బరి, మామిడి ముక్కలు ఉప్పు, కారంతో తయారు చేసేదే ఉగాది పచ్చడి. వేపవువ్వులో చేదు క్రిమి సంహారిణిగా ఉపయోగపడుతుంది. కఫ, వాత, పైత్యాలను హరించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బెల్లం వల్ల శరీరంలోని వేడి తగ్గిపోతుంది. మామిడికాయ గుండెకు బలాన్నిస్తుంది. కాలేయానికి మంచిది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఉప్పు రుచికి, నరాల సత్తువకు, చర్మ సౌందర్యానికి, సహాయపడేది..కారం జీర్ణక్రియలకు హాని చేసే మలినాలను బహిర్గతం చేస్తుంది. ఈ షడ్రుచులు మనిషి శరీర పోషణకు ఆరోగ్యానికి ఎంత అవసరమో! మానవ జీవన వికాసానికి కష్ట నష్టాలు.. సుఖ సంతోషాలు.. ఒడిదుడుకులు అంతే అవసరమని చెప్పకనే చెప్పేది ఉగాది పచ్చడి అందుకే దీనికి ఎంతో విశిష్టత.

పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలి: శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నూతన సంవత్సరాది ఉగాది పండుగను జిల్లా ప్రజలు ఉత్సాహంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి. సందర్భంగా జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు. శోభాకృత్ నమ సంవత్సరంలో కరోనా మహమ్మారి పూర్తిగా నశించాలి.

శోభాకృత్ మరింత జనరంజకంగా సాగాలి: ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



శ్రీ శోభాకృత్ నామ సంవత్సరం మరింత జనరంజకంగా సాగాలి. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో పెట్టిస్తున్న పరుగులకు శోభాకృత్ తోడవుతుంది. నూతన తెలుగు సంవత్సరాది పేరులోనే శుభం ఉన్నందున ప్రజలకు ఇకపై అంతా శుభమే జరగాలి. ఉగాది పర్వదినాన్ని జరుపుకొంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు.

27న నల్లగొండకు జన చైతన్య యాత్ర

- భాస్కర్ టాకీస్ దగ్గర బహిరంగ సభ
- వేలాదిగా తరలిరావాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ



కేంద్ర ప్రభుత్వ బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని జరుగుతున్న సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర మార్చి 27 నల్గొండకు వస్తున్న సందర్భంగా భాస్కర్ టాకీస్ దగ్గర బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్లో నల్లగొండ నియోజక వర్గ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ, అమిత్ షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతూ పేదలను మరింత పేదలుగా చేశారని విమర్శించారు. దేశమంటే అంబానీ ఆదానీల ఇలా సొత్తుగా మార్చారని, నూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్‌తో సహా అన్ని సరుకుల ధరలు అదుపు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఒకే భాష పేరుతో హిందీ, సంస్కృతాన్ని రుద్దుతున్నారని విద్యలో జ్యోతిష్యాన్ని సంస్కృతాన్ని పాఠ్యాంశాలుగా చేర్చి ఒకే మతం అంటూ హిందూయేతర మతాలపై దాడులు సాగిస్తున్నారని తెలిపారు. దళిత, గిరిజన, మహిళ, మైనారిటీ, బీసీలపై నిరంతరం దాడులు జరుగుతున్న ఏమి పట్టనట్టు గా వ్యవహరిస్తున్నారన్నారు. రాజ్యాంగ యంత్రాన్ని దుర్వినియోగం చేస్తూ న్యాయ వ్యవస్థను స్వాధీన పరుచుకున్నారన్నారు. ఎందరో వీరులు ప్రాణాలను అర్పించి సాధించిన స్వతంత్ర భారతం నేడు మతోన్మాద కోరల్లో చిక్కి విలవిలలాడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జన చైతన్య యాత్ర ఈ నెల 17 నుండి 29 వరకు జరుగుతుందని అందులో భాగంగా 27 ఉదయం నల్లగొండకు వస్తున్న సందర్భంగా భాస్కర్ టాకీస్ దగ్గర జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశమ్, పాలడుగు ప్రభావతి, నల్లగొండ పట్టణ కార్యదర్శి ఎండి. సలీమ్, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, నన్నూరి వెంకట రమణ రెడ్డి,తుమ్మల పద్మ, తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో మోసం..



- ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు
- వారి నుంచి 2 లక్షల రూపాయల నగదు, ఐదు ఒరిజినల్ బంగారు బంతులు, 4సెల్ ఫోన్లు, 3 కేజీల నకిలీ బంగారు గొలుసులు స్వాధీనం

నవతెలంగాణ -నల్లగొండ

నకిలీ బంగారంతో గ్రామీణ ప్రజలను మోసగిస్తున్న ముగ్గురు అంతర్రాష్ట్ర ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ అపూర్వరావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 17న కొండమల్లేపల్లికి అంగడి పేటకు చెందిన యమ్.దర్మరాజు, 20న పూరీ శేషయ్యలు కొండ మల్లెపల్లి పోలీస్ స్టేషన్లో నకిలీ బంగారు హారంని నిజమైన బంగారు హారం అని నమ్మించి మోసం చేసిన విషయంపై ఫిర్యాదు ఇచ్చారు. నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. రాజస్థాన్‌కు చెందిన నిందితులు పంచారాం, గులాబ్ రామ్, ఉమారామ్‌లు ప్లాస్టిక్ పూల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. డబ్బులు సరిపోక నిందితులు అమాయక వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని మోసం చేయాలనే ఉద్దేశంతో అంగడిపేట గ్రామంలోని ఎం. ధర్మరాజు కిరణం దుకాణాన్ని సందర్శించి వెండి నాణెం, బిళ్లలను చూపించి కొనమని అడిగారు. కిరాణం దుకాణ యజమాని వెండి నాణెం తీసుకోవడానికి నిరాకరించాడు. మరోసారి నిందితులు అదే దుకాణానికి వెళ్లి షాపు యజమాని ఎం. ధర్మరాజు , అతని భార్య అభినయకు గుంటూరులో కూలి పనికి వెళ్లి బేస్‌మెట్‌ను తవ్వగా మాకు బంగారు హారం దొరికిందని, సుమారు కిలోన్నర బంగారు ఆభరణాన్ని చూపించారు. ముందుగా రెండు ఒరిజినల్ బంగారు బంతులను బంగారు హారం నుంచి తిసి ధర్మరాజుకి ఇచ్చారు. అతను తనకు తెలిసిన కమ్మరి వద్ద బంగారు బంతులను చెక్ చేయించగా అది నిజమైన బంగారం అని తేలింది. దీంతో ఈ నెల 8న ధర్మరాజు మొబైల్ నంబర్‌కి నిందితులు ఫోన్ చేసి 3లక్షలతో దేవరకొండకు రమ్మని తెలపారు. సాయంత్రం సమయంలో తన భార్యతో కలిసి దేవరకొండకు వెళ్లగా అక్కడ నిందితులు నకిలీ బంగారం అప్పగించి, రూ.3 లక్షలు తీసుకొని గుంటూరు జిల్లా బిసినేపల్లి గ్రామానికి వెళ్ళిపోయారు. తరువాత మళ్లీ కొండమల్లేపల్లికి చెందిన రెండో బాధితుడు పూరీ శేషయ్య బ్రాండ్ ఫ్యాక్టరీ గార్మెంట్ దుకాణం వద్దకు వెళ్లి ఒకటిన్నర కేజీ బరువున్న నకిలీ బంగారు ఆభరణం (గొలుసు) ఇచ్చి రూ.3 లక్షలు అడిగారు.శేషయ్య బంగారు గొలుసు తీసుకొని అది నకిలీదని తెలుసుకొని, వారి వివరాలు అడిగి, డబ్బు తీసుకు వస్తానని చెప్పి వారిని దుకాణంలోనే కూర్చోబెట్టి కొండమల్లేపల్లి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు నిందితులను పట్టుకుని కేసు నమోదు చేసుకొని రిమాండ్‌కు పంపారు. వారి నుంచి 2 లక్షల నగదు, ఐదు ఒరిజినల్ బంగారు బంతులు, నాలుగు సెల్ ఫోన్‌లు, 3 కేజీల నకిలీ బంగారు గొలుసులు (హారం) స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుని డీయస్పీ దేవరకొండ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఛేదించిన సీఐ ఎస్.శ్రీనివాసులు, ఎస్ఐలు పి.వీరబాబు, కె.సతీష్ లను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

దేశంలో బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి తలపెట్టిన ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో చలో ఢిల్లీ మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ జరుగుతుందని పేర్కొన్నారు. రైతాంగం, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

మోడీ ప్రభుత్వం రెండవసారిఅధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలనువేగంగా అమలు చేస్తుందనివి విమర్శించారు ఎన్నికలముందర ధరలు తగ్గిస్తానని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వాగ్దానాలు చేసిన మోడీ వాగ్దానాలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారన్నారు. మతోన్మాద రాజకీయాలపై ప్రజలు సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు చింతపల్లి బయన్న, నారా బోయిన శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు , జాల యాదమ్మ హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెట్టును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

- బస్సులో ప్రయాణిస్తున్న 40 మంది
- 26 మందికి గాయాలు
- మిగతా వారికి స్వల్ప గాయాలు
- తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ భువనగిరిరూరల్ /వలిగొండరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లాలో వలిగొండ మండలం టేకుల సోమవారం గ్రామం వద్ద యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రోడ్డు ఎదురుగా వస్తున్న బైకును తప్పించే బోయి చెట్టుకు ఢీ కొట్టిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు , పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ నుంచి భువనగిరికి వస్తున్న బస్సు ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయే అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. అందులో ఉన్న సుమారు 26 మందికి గాయాలు కాగా, మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ లింగ నాయక్ డ్రైవర్ సీటు స్టీరింగ్ మధ్య ఇరుక్కుపోవడంతో అతని అతి కష్టం మీద అరగంట పాటు శ్రమించి బయటకు తీశారు. గాయపడ్డ 26 మందిని చికిత్స నిమిత్తం నాలుగు అంబులెన్స్‌లు, ఇతర వాహనాల ద్వారా జిల్లా కేంద్ర ఆస్పత్రి భువనగిరికి తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సులు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. గాయపడ్డ పలువురికి ప్రథమ చికిత్స అందించారు. వీరిలో నలుగురిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. జుబేదా బేగం పూర్తిగా కాలు విరుగగా, లక్ష్మికి ముక్కు బ్లీడింగ్ అయింది, చిన్న పాపకు పెద్ద గాయాలయ్యాయి. డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. కాగా బస్సులో ప్రయాణిస్తున్న గాయాలైన వారిలో బొమ్మగంటి వైష్ణవి, మాదాని విన్సెంట్, పోలిశెట్టి శివరాజు, గుగులోతులింగ, జుబేదాబేగం, మిత్యగారి ఉమాదేవి, ను నేటి అలేఖ్య, పగిడిపాటి టీనా, ఎలగందుల లక్ష్మి, ఎలగందుల కృష్ణవేణి, లకడ పురం శ్రీనాథ్, లలాడపురం సోనీ, ఓరుగంటి హారిక, చిట్టి నాల లింగమ్మ, గజ్జి తిరుమలయ్య, ఎండి షాహీర్, ముత్తుకనక్ ఒగ్గు గాయాలైన వారిలో ఉన్నారు. మిగతా వారికి స్వల్ప గాయాలు కావడంతో ప్రథమ చికిత్స చేశారు. కాగా అదే మార్గంలో అదే సమయంలో వలిగొండ నుంచి భువనగిరి కోస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బస్సు సంఘటన జరిగిన ప్రమాదం వద్ద పలువురి పరామర్శించారు, వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాధికారులను కోరారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుకున్నట్లు వలిగొండ పోలీసులు తెలిపారు.

మంచినీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు



నవతెలంగాణ- వలిగొండ

వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలో ఐదో వార్డులో 15 రోజుల నుండి మంచినీళ్లు రాకపోవడంతో మంగళవారం అవార్డు మహిళలు ఖాళీ బిందెలతో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉండాడి యాదమ్మ సరిత మాట్లాడుతూ మంచినీళ్లు రావడంలేదని స్థానిక సర్పంచికి, పంచాయతీ కార్యదర్శికి , వార్డుసభ్యునికి పలుమార్లు విన్నవించినా స్పందించలేదన్నారు. కాలనీలో పలుచోట్ల నీటి పైపులు పగిలి నీరు వృథాగా పోతున్న అటువైపు తొంగి చూసిన నాథుడే లేరన్నారు. కనీస అవసరాలు తీర్చుకోవడానికి మంచినీళ్లు లేవన్నారు. చుట్టుపక్కల గల బావులు బోర్ల వద్ద నీళ్లు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు విషయాన్ని వివరించారు. ప్రస్తుతం నీటి ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందజేస్తామని తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో మంచినీటి సౌకర్యం కల్పించకపోతే పెద్ద ఎత్తున మహిళలందరూ గ్రామపంచాయతీ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు కూర శ్రీనివాస్ ,జ్ఞానబోయిన యాదగిరి ,వేముల లక్ష్మయ్య ప్రజా సంఘాల నాయకులు, లక్ష్మమ్మ సత్తెమ్మ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తా కుటుంబంతో సహా ఆత్మీయసమావేశాలకు తరలిరావాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి కార్యకర్త కుటుంబంతో సహా ఆత్మీయ సమావేశాలకు తరలిరావాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, జిల్లా ఇన్‌చార్జి రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే అధ్యక్షతన నియోజక వర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపి మరింత చైతన్య పరిచేందుకు పార్టీ అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 68 వేల మంది బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఉన్నారన్నారు.వారంతా ఏకమై గొంతు తెరిస్తే ప్రత్యర్థులు పరారవ్వడం ఖాయమన్నారు.బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సహన్ని నింపడానికి మండలానికి ఒకటి చొప్పున, పట్టణంలో రెండు నుండి మూడు ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.మండలంలో నిర్వహించే సమ్మేళనాలకు 2500 కుటుంబాలు,5 వేల మంది చొప్పున, పట్టణంలో 5 వేల మంది చొప్పున బీఆర్ఎస్ కుటుంబసభ్యులు హాజరవుతారన్నారు.ఏప్రిల్ 20 లోపు ఆత్మీయ సమావేశాలను పూర్తి చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, సత్యబాబు,అల్తాఫ్ హుస్సేన్,బుర్ర పుల్లారెడ్డి, మండలఅధ్యక్షులు కొండా సైదయ్య,పల్లా నర్సిరెడ్డి, గింజుపల్లి రమేష్, తోగారు రమేష్, శీలం సైదులు, చందు నాగేశ్వరావు, ఎంపీపీ లు చింతా కవిత రెడ్డి, యాతాకుల జ్యోతి మధు బాబు,బిందు నరేందర్ రెడ్డి, చూడూరు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీలు కృష్ణకుమారి శేషు, నల్లపాటి ప్రమీల శ్రీనివాస్,బాణాల కవిత నాగరాజు,జానిమియా, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు కాసాని వెంకటేశ్వర్లు,దొడ్డ సురేష్, అనంత సైదయ్య,ఏలూరి వెంకటేశ్వర్లు, మాజీ అరె లింగారెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, మాజీ బట్టు శివాజీ నాయక్, బిఆర్ఎస్ నాయకులు వెంపటి మధు, ప్రసాద్,పట్టణ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్గిపెట్టె రేట్ డబుల్

- రూ.350 ఉండే గ్యాస్ ధర రూ.1250కు
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



కేంద్ర ప్రభుత్వ పోకడలతో అగ్గిపెట్టె రేటు కూడా డబుల్ అయ్యిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి ఆరోపించారు.హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా మండలంలోని జానారెడ్డినగర్, సింగారెడ్డిపాలెం, అనంతారం గ్రామాలలో మంగళవారం పాదయాత్ర కొనసాగగా ఆయన మాట్లాడుతూ రూ.350 ఉండే గ్యాస్ ధర రూ.1250 అయ్యిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500 గ్యాస్ అందజేస్తామన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా అనేక పథకాల పేర్లు చెప్పి అధికారం చేపట్టి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దళితబంధు, డబల్ బెడ్రూం, దళితులకు మూడెకరాలభూమి, నిరుద్యోగ భృతి వంటి పథకాలు సరైన రీతిలో ఆచరణకు నోచుకోలేదన్నారు.ఎప్పుడు ఎన్నికలొచ్చినా కాంగ్రెస్ ను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు గద్దల నాగరాజు, కొండేటి పవన్, మాజీ ఎంపీటీసీ యాట ఉపేందర్, నాయకులు కుందూరు వెంకటరెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, స్వామినాయుడు, సిద్ధు, నునావత్ సైదులు, సామ సురేందర్, ఫరూక్, గోపాలరెడ్డి, దేవేందర్, సైదులు, లక్ష్మయ్య, ప్రసాద్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఉప్పలయ్య, లక్ష్మయ్య, భాస్కర్, సైదా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో విఫలం

నవతెలంగాణ-తిరుమలగిరి



సూర్యాపేట జిల్లాతో పాటు తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి,తుంగతుర్తి తదితర మండలాల్లో అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీమంత్రి పీసీసీ సభ్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆరోపించారు.మంగళవారం తిరుమలగిరి మండలపరిధిలోని వెలిశాల,మర్రికుంటతండా, మామిడాల, నెల్లిబండతండా, మర్రికుంటతండా తదితర గ్రామాలలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించడంతో పాటు పొలాలను పరిశీలించారు. అనంతరం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగిన రైతు దీక్షా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.సూర్యాపేట జిల్లావ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పంట నష్టపోయిన నేటికి కలెక్టర్‌తో పాటు అధికారులు గ్రామస్థాయిలో పర్యటించి నష్టం అంచనా వేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. గ్రామాలలో పర్యటించకపోవడం విడ్డూరంగా ఉందని వారన్నారు. వరిపంటతో పాటు మామిడి, కూరగాయ, మిర్చి రైతులకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు, కూరగాయలు,మిర్చి రైతులకు ఎకరానికి రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోతే త్వరలో కలెక్టర్ కార్యాలయంతో పాటు నేషనల్ హైవేలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తమ బిడ్డపై ఉన్న ప్రేమ రైతులకు ఎందుకు లేదని ప్రశ్నించారు.జిల్లాలో జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ నేటి వరకు పర్యటించకపోవడం సిగ్గుచేటన్నారు.ఇసుక రవాణాలో చూపిస్తున్న శ్రద్ధ రైతులపై ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పంటనష్టం అంచనా నివేదికను తయారు చేయాలని,లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటినర్సయ్య వడ్డెపల్లి రవి, ఇటికాల చిరంజీవి, మండలఅధ్యక్షులు వై.నరేష్, వేణారెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగాలకు దరఖాస్తులు

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణం పరిధిలోని వివిధ పోస్టులలో పనిచేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఏ. అనిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైల్డ్ కేర్ టేకర్, డొమెస్టిక్ ఐటి హెల్ప్ డెస్క్ అటెండెంట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, రిటైల్ సేల్స్ అసోసియేట్ పోస్టులలో పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణత గల జిరాక్స్ పత్రాలతో పాటు నాలుగు పాస్‌ఫోటోలతో మూడు రోజులలో నల్లగొండ మహిళా ప్రాంగణం నందు సంప్రదించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7660022517, 0868224416 సంప్రదించాలని తెలిపారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
బుధవారం 22 మార్చి 2023

డీఏవీ పాఠశాలలో తెలంగాణ సంస్కృతి,సంప్రదాయ ప్రదర్శన

నాగార్జునసాగర్:నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని డీఏవీ ఉన్నత పాఠశాలలో ఉగాది సంబురాల్లో భాగంగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయ ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు.తెలంగాణ జానపదకళలు,దేవాలయాలు, దర్శనీయ స్థలాలు, వృత్తులు పండుగలు వివిధ ప్రదర్శనలు పాఠశాల విద్యార్థులచే అద్భుతంగా ప్రదర్శించడం జరిగింది.ప్రదర్శనకు టీఎస్ జెన్‌కో సీఈ వి.మంగేష్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి ప్రదర్శనను తిలకించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు కళా నైపుణ్యం పెంపొందించుకోవడానికి తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహనను పెంచుకొని విజ్ఞానాన్ని పెంపొందిచుకోవడానికి ఇలాంటి ప్రదర్శనలు తోడ్పడతాయన్నారు.అనంతరం విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏస్ఈ బి.రఘురాం, సివిల్ ఎస్ఈ రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.భార్గవ పాల్గొన్నారు. ఈ ప్రదర్శన మార్చి 22,23 తేదీలలో కూడా కొనసాగనున్నది అని ప్రధానోపాధ్యాయులు ఏ.భార్గవ తెలిపారు.

ముగిసిన జాతీయస్థాయి నాటిక పోటీలు

- పద్య నాటికలో కర్నూల్ మొదటి స్థానం
- సాంఘిక నాటికలో ప్రథమస్థానంలో హైదరాబాద్
- నాటికలు సజీవంగా ఉండాలి
- ఎమ్మెల్సీ కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పద్య సాంఘిక నాటక పోటీలు మంగళవారం ముగిశాయి.ఈనెల 10న ప్రారంభమైన నాటిక పోటీలు 11 రోజులపాటు ఉత్సాహభరితంగా సాగాయి. తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన 19 కళాబృందాలు నాటికలు ప్రదర్శించారు. పద్య నాటక పోటీల్లో కర్నూలు టీజీవి కళాక్షేత్రం నిర్వహించిన శ్రీకృష్ణ కమల పాలిక నాటకం ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది.కాకినాడకు చెందిన శ్రీ సీతారామాంజనేయ నాట్యమండలి నిర్వహించిన నర్తనశాల నాటకం ఉత్తమ ద్వితీయ ప్రదర్శనకు ఎంపికైంది.ఇందులోనే హైదరాబాదుకు చెందిన శ్రీ మురళీకృష్ణ నాట్య మండలిచే చేసిన వసంత రాజీయం ఉత్తమ తృతీయ ప్రదర్శన నిలిచింది.వరంగల్ స్టార్ బ్రదర్స్ సంస్కృతిక కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయం నిరుద్దము జ్యూరీ ప్రదర్శనగా ఎంపికైంది.ఎంపికైన కళాబృందాలకు రూ.40 వేలు,



రూ.30వేలు, రూ.20 వేల చొప్పున నగదు పురస్కారంతో పాటు మెమెంటోలు అందజేశారు.సాంఘిక నాటికపోటీల్లో హైదరాబాదుకు చెందిన కర్టెన్‌కాల్ థియేటర్ నిర్వహించిన పెట్రోమాక్స్ పంచాయతీ నాటకం ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. దీనికి 20వేలు నగదు ప్రోత్సాహం ఇచ్చారు.హైదరాబాద్ సిరిమువ్వ కల్చరల్ అసోసియేషన్ నిర్వహించిన థింక్ నాటకానికి ఉత్తమ ద్వితీయ ప్రదర్శన, కరీంనగర్‌కు చెందిన చైతన్య కళాభారతి నిర్వహించిన చీకటిపువ్వు నాటకానికి ఉత్తమతృతీయ ప్రదర్శనగా నిలిచింది.వీరికి రూ.15 వేలు, రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకం అందజేశారు.కొప్పోలు వారి పండు క్రియేషన్స్ నిర్వహించిన పక్కింటి మొగుడు నాటికకు జ్యూరీ ప్రదర్శనకు ఎంపికైంది.

నాటికలు సజీవంగా ఉండాలి

నాటికలు సజీవంగా ఉండాలని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే జూలకరి రంగారెడ్డి కోరారు.నాటిక పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు.నాటికలు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా ఉండాలన్నారు.11 రోజులుగా సాగిన పోటీలు ప్రజల్లో ఆలోచింపజేశాయని చెప్పారు జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.కళాకారులకు అన్నివేళలా సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కళాకేంద్రం అధ్యక్ష కార్యదర్శులు బోయినపల్లి భుజంగరావు,పులికృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామావతారం, కోశాధికారి లక్ష్మీనారాయణ శర్మ, మామిడాల ఉపేందర్, పి.శ్రీనివాస్, శ్రీనివాస్‌శర్మ, చిల్లంచర్ల చంద్రశేఖర్, బాపణయ్య బాబూరావు రఘువయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

కవిత్వం రాయడమంటే జీవితాన్ని రాసుకోవడమే

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థుల కవిత్వం రాయాలంటే తమ జీవితాల్లోకి తగ్గించుకోవాలని ఇంటా బయట బడిలో జరుగుతున్న సంఘటనలను చూస్తూ స్పందించాలని ప్రముఖ రచయిత్రి ఉప్పల పద్మ అన్నారు.బకల్‌వాడీ పాఠశాలలో మంగళవారం ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా కవిత్వం ఎలా రాయాలో, ఎందుకు రాయాలో, తను ఎలా కవిత్వం రాసిందో, ఎదిగిందో విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాగా చదవడం రాయడం ద్వారానే విద్యార్థులు భవిష్యత్‌లో రచయితలుగా మారే అవకాశం ఉంటుందన్నారు.అందుకు బాగా గ్రంథాలయంలోని పుస్తకాలు చదవాలన్నారు.ఆమె రాసుకున్న కవిత స్త్రీ మీద స్త్రీ శ్రమ మీద విద్యా చదువు మీద రాసుకున్న కవితను ఈ సందర్భంగా చదివి వినిపించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆర్టీసీ డీఎం పాల్ తనదైన గానంతో విద్యార్థులను మనసుల్ని గెలిచారు.పువ్వు ఎలా వికసిస్తుందో విద్యార్థులు చదువుతూ అలా వికసించాలని తన మాట పాటలతోటి అద్భుతంగా విద్యార్థులకు అద్భుతమైన ఉపన్యాసం అందించారు.ఈ సందర్భంగా. ప్రముఖ కవి రావిరాల అంజయ్య విద్యార్థుల బాల్యం చాలా అమూల్యమైనదని, పిల్లలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ఇతర అంశాల పట్ల దృష్టి సారించాలని తన గానం కవితతో విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు.38 మంది విద్యార్థినీ విద్యార్థులు తాము స్వతహాగా రాసుకున్న కవిత్వాన్ని అంగ్లంలో తెలుగులో చదివి సమావేశంలో ఎంత గాడతను వ్యక్తం చేశారని గిరిజన గురుకుల కళాశాల ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకటరత్నం విద్యార్థులను అభినందించారు.ప్రముఖ గాయకులు, ఆర్టీసీ మాజీ అధికారి లక్ష్మయ్య తన గేయాలతో విద్యార్థుల్లో ఒక సందేశాన్ని నింపారు.బాల వికాస వనం కన్వీనర్ కిరణ్మయి కమలాబాస్ ఇన్ రాసిన కవితను అమ్మాయిలు పర్వతాలు లాంటి వాళ్ళని ఎక్కడ తలవంచి బతకకూడదని తన సందేశాన్ని ఇచ్చారు. లీగల్తసి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ కవితా దినోత్సవంలో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొనగా 38 మంది విద్యార్థులు అద్భుతమైన కవితల్ని గానం చేశారు.వీరికి ఎల్ఐసీ మహిళా ఉద్యోగుల ఆర్థిక సహకారంతో పాటు బహుమతుల్ని అందించగా ప్రభాకర్,ఉమాశంకర్ అందించారు

గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి



నవతెలంగాణ-దామరచర్ల

గీత కార్మికుల హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం పాదయాత్ర ఆరవ రోజుకు చేరుకున్న సందర్భంగా సోమవారం రాత్రి తాళ్ల వీరప్ప గూడెంలో జరిగిన ముగింపుసభకు హాజరై వారు మాట్లాడారు.మునుగోడు ఉపఎన్నికల్లో గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చి మరిచిపోయారని విమర్శించారు.ప్రతి జిల్లా కేంద్రంలో నీరా ప్రాజెక్టును ప్రారంభించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.గీత కార్మికులకు గీతన్నబంధు ప్రకటించాలని, ప్రతి గీత కార్మికకుటుంబానికి ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని కోరారు. గీత కార్మికులకు రైతుబీమా మాదిరిగానే, గీతన్నబీమా తీసుకొస్తామని పాలకవర్గాలు హామీలు ఇచ్చి, అమలు చేయకపోవడం శోచనీయమన్నారు.ప్రతి సొసైటీకి ఐదెకరాల భూమి ఇవ్వాలని, ప్రతి గీత కార్మికుడికి రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. కల్లుగీతకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి చౌగాని సీతారాములు మాట్లాడుతూ ప్రతి జిల్లాకేంద్రంలో నీరా ప్రాజెక్టులు ఏర్పాటు చేసి,యువతి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.వృత్తిలో ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ మోకులు ఇవ్వాలని, మెడికల్ బోర్డు నిబంధన లేకుండాప్రతి గీత కార్మికునికి ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.2022-2023 రాష్ట్రబడ్జెట్‌లో టాడి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి,గీత కార్మికులకు ఇస్తానన్నహామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ పాదయాత్ర నిర్వహించామని, గ్రామాలలో మంచి ఆదరణ లభించిందన్నారు.అనంతరం పాదయాత్ర బృందాన్ని మెమొంటోలతో, శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పామనగుండ్ల అచ్చాలు, జిల్లా కార్యదర్శి , జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్నగౌడ్, జిల్లా సహాయ కార్యదర్శులు ముక్తాలలింగస్వామి,జెర్రిపోతుల ధనుంజయగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పు అంజయ్యగౌడ్, వేములకొండ పుల్లయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భూపతిశ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు నర్సింగ్‌సైదులు, కాసాని సత్తయ్య, బెల్లంకొండ దుర్గయ్య రాయికింది సైదులు,రామారావు,వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మురుగునీరు ప్రవహించకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ధర్నా



నవతెలంగాణ -చిట్యాల

మండలంలోని వెల్మినేడు గ్రామంలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలో మురుగు నీరు చేరడం వల్ల రోడ్డు దాటడానికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, మురుగునీరు ప్రవహించకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ స్థానిక వెలిమినేడు ఎంపీటీసీ-1 దేశ బోయిన స్వరూప మాట్లాడుతూ గ్రామంలోకి బస్సు దిగగానే ఊర్లోకి వచ్చే అందరికీ మురుగునీరు స్వాగతం పలుకుతుం దన్నారు .గతంలో అనేకసార్లు ఆందోళన చేసి అటు జీఎంఆర్ కి ఇటు గ్రామపంచాయతీకి సమస్యను విన్నవిస్తే తాత్కాలికంగా పరిష్కరిస్తున్నారన్నారు. మళ్లీ యధావిధిగా మురుగునీరు డ్రెయినేజీ పొంగిపొర్లుతున్నది పరీక్ష సమయంలో విద్యార్థులు ఈ మురుగునీటి గుండా వెళ్లలేక ఎన్ హెచ్ 65 పై నుండి రోడ్డు దాటడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించకుంటే నేషనల్ హైవేపై ప్రజలందరిని సమీకరించి ఆందోళన నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ డివిజన్ ఉపాధ్యక్షులు దేశ బోయిన నరసింహ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు ఆరూరి పవన్ యు శివ బాలకృష్ణ కిరణ్ గోలి ఉపేందర్ ఇంజమూరి స్వామి నాతి కిష్టయ్య ఎం నరసింహ రోహిత్ తదితరులు పాల్గొన్నారు

బస్సు ఢీకొని 14 ఆవులు మృతి



నవతెలంగాణ-వేములపల్లి

ప్రయివేట్ బస్సు ట్రావెల్ ఢీకొని 14 ఆవులు మృతి చెందిన సంఘటన మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే చెన్నై నుండి 20 మంది ప్రయాణికులతో బయలుదేరిన భారతి ప్రైవేట్ ట్రావెల్ స్లీపర్ బస్సు చెన్నై నుండి హైదరాబాద్ వెళుతుండగా మండలంలోని బుగ్గబావిగూడెం సమీపంలో రోడ్డు దాటుతున్న వలస ఆవులను తెల్లవారుజామున ఢీకొట్టడంతో 14 ఆవులు అక్కడక్కడ చనిపోయాయి.రెండు ఆవులు తీవ్రంగా గాయపడి చావు బతుకుల మధ్య ఉన్నాయి. నేరేడుగొమ్ము మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన పెద్దగొల్ల పుల్లయ్య, రమావత్ రాము, కేతావత్ బికన్ పశువులను మేపడం కోసం నల్లగొండ నుండి వేములపల్లి వైపు వస్తుండగా అతివేగంతో చెన్నై నుండి హైదరాబాద్ వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ స్లీపర్ బస్సు తెల్లవారుజామున ఢీకొనడంతో 14 ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి.తమకు న్యాయం చేయాలని పశువుల కాపరులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మంత్రి హరీశ్‌రావు సిపార్సుతో పశు కాపరులకు అన్యాయం

చెన్నైకి చెందిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు మిర్యాలగూడ వైపు వస్తున్న పశువులను ఢీకొనడంతో 14 పశువులు ఢీకొనగా రెండు పశువులు చావు బతుకుల మధ్య ఉన్నాయి.ఈ విషయమై పశు కాపరులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తమకు న్యాయం చేయాలంటూ పశువుల కాపర్లు వేడుకుంటుండగా మంత్రి హరీశ్‌రావు సిఫార్సుతో చెన్నై బస్ ట్రావెల్స్ యాజమానులకు వత్తాసు పలుకుతూ స్థానిక పోలీసులకు ఆదేశాలిచ్చినట్టు సమాచారం.పశువుల యజమానులకు రూ.1.30లక్షలతో సెటిల్‌మెంట్ చేసి వదిలేశారు.యజమానులు చేసేదిలేక దుఃఖంతో వెనుదిరిగిపోయారు. ఒక్కో ఆవు రూ.40 వేలు ధర ఉంటుందని సుమారు రూ.6 లక్షలు నష్టపోయామని కాపరులు ఆవేదన వ్యక్తం చేశారు.

జీపీ బిల్ కలెక్టర్ పై వేధింపులకు పాల్పడిన వెంకన్నను అరెస్టు చేయాలి

- సీఐటీయూ, బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా చండూర్ మండలం కస్తాల గ్రామపంచాయతీలో బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న బొమ్మరబోయిన పుష్పలతను మానసికంగా వేధింపులకు గురిచేసిన 5 వ వార్డ్ సభ్యుడు జోగు వెంకన్నను వెంటనే పదవి నుండి తొలగించి అరెస్టు చేయాలని బీఆర్‌టీయూ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.పుష్పలతను మానసికంగా వేధింపులకు గురిచేసి ఆత్మహత్యాయత్నానికి కారణమైన 5 వార్డ్ సభ్యుడు వెంకన్నను పదవి నుండి తొలగించి వెంటనే అరెస్టు చేయాలని, కలెక్టర్, డీపీఓ లకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు సేవ చేస్తున్న ఒక మహిళ కార్మికురాలు పట్ల ప్రజాప్రతినిధిగా ఉన్న వెంకన్న అసభ్యంగా మాట్లాడుతూ నిత్యం వేధింపులకు గురి చేయడం వల్ల మనస్థాపానికి గురైన ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిందన్నారు. ఈ సంఘటనపై విచారణ జరిపి వెంకన్న వార్డు మెంబర్ పదవి నుంచి బర్తరఫ్ చేసి వెంటనే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా నాయకులు ఆర్ ఆచారి, అవుట రవీందర్, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటియు) నాయకులు పోలే సాంబయ్య, పోతపాక వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

24న చలో విద్యుత్ సౌధ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మార్చి 24 న శుక్రవారం చేపట్టిన తెలంగాణ స్టేట్ విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఛలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఆర్సీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, సోమాచారి, ఆంజనేయులు, కిషన్‌లాల్, రవీందర్‌రెడ్డి, సీతారామారావు కోరారు. యూనియన్లు, ఇంజనీర్ సంఘాలు, కుల సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం భోజన విరామ సమయం లో ఉద్యోగులందరూ వాల్ పోస్టర్లు విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు తక్షణమే మేనేజ్మెంట్ పిఆర్సి ప్రకటించాలని, ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్‌తో పాటు పాటు ఆర్టిజన్ వారికి మిగతా ఉద్యోగుల జీతాలు లాగానే పరిష్కరించాలని కోరారు.సింగిల్ మాస్టర్ స్కేల్ అమలుచేయాలని, విద్యుత్ సంస్థలలో ఇంకా మీటర్ రీడర్స్, పీసీఏలు, ఎస్‌పీఎం, అన్ మ్యాన్ కార్మికులు ఇంకా విద్యుత్ సంస్థలో అరువేల కార్మికులను ఉద్యోగుల ప్రకటించాలని కోరారు.ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యోగులంతా ఐక్యతతో 24 న మిర్యాలగూడ డివిజన్లో ఉన్న సబ్‌స్టేషన్‌కు ఒక్క ఆపరేటర్ తప్ప మిగతా ఉద్యోగులందరూ వ్యక్తిగత సెలవు పెట్టి ఉదయం ఏడు గంటలకు ఎవరికి వారు వీలును బట్టి వాళ్ళు హైదరాబాద్ విద్యుత్ సౌధ దగ్గరకు 10 గంటల వరకు భారీ ఎత్తున ఉద్యోగులు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డివిజన్ నాయకులు ఏడీఈ రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, హడావత్ బాలు, శ్రీకాంత్‌రెడ్డి, ఎం.నిఖిత, ఉదయ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, ఉద్యోగులు రాజేశ్వరరావు, బచ్చురామ్ చందర్, హరికిషన్, సబ్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, ఉదయచారి, నర్సింహచారి, మనోహర్, గోపికృష్ణ, గంజి పాండు, శ్రీనివాసరావు, ఏఈలు నాగమణి, పి.వెంకటేశ్వర్లు, సుజిత్, అమర్‌నాథ్,సురేష్, భాస్కర్, శ్రీకాంత్, కృష్ణ, శ్రీరాములు, నర్సింహారావు, అశోక్, అనిల్, హేమేందర్, శ్రీధర్, విజయశేఖర్, ఇమాన్‌ఖాన్, రషీద్‌బాయ్,రామ్మూర్తి, కిరణ్, హరి, ఇక్బాల్, శ్రీనయ్య, భిక్షం, సురేష్, నాగమణి, ఝాన్సీ, అంజుఫాతిమా, సుగుణమ్మ, అనసూర్య, జరీనా, భార్గవి, ఫాతిమా, రామకృష్ణ, వెంకట్‌రత్నం, వేణు, కోటేష్, మనోజ్, రాముడు, సైదులు పాల్గొన్నారు..

సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-దామరచర్ల

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మేధావులు పెద్దఎత్తున తరలొచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఎం.వినోద్‌నాయక్ కోరారు.దామరచర్లలో జన చైతన్య యాత్ర పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈయాత్ర తెలంగాణలో ఈ నెల 29 వరకు జన చైతన్య యాత్ర కొనసాగుతుందన్నారు. ఈనెల 26 సాయంత్రం నాలుగు గంటల సమయంలో సూర్యాపేట జిల్లా నుండి వస్తూ మన నల్లగొండ జిల్లాలో చిల్లేపల్లి గ్రామం నుండి ప్రారంభమవుతుందన్నారు.దామరచర్ల మండలం నుండి సుమారు 200 బైకులు 1000 మంది జనసమీకరణతో మహిళలు, యువకులు, మేధావులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈనెల



29న ఇందిరాపార్కు వద్ద ముగింపు సభ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపానాయక్, గోపి,దుర్గయ్య, సుభాని, బాలు, మౌలాలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి:ఈనెల 27న నకిరేకల్ నియోజకవర్గం చేసిన యాత్రకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) కార్యదర్శి చింతపల్లి మారయ్య పేర్కొన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజ్యాంగాన్ని బలహీనపరుస్తూ లౌకికత్వాన్ని దెబ్బ తీస్తూ, దేశంలో ప్రజల్లో మతాల పేర కల్లోలాలు సృష్టిస్తున్న బీజేపీ నుంచి ఈ దేశాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన సౌడయ్య, జటంగి పిచ్చయ్య, చెవిగోని నాగయ్య, మారగొని వెంకన్న, వడ్రానపు సైదులు, కందికంట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.



కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు:ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను పేద, మధ్యతరగతి విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలో రూ.3.54 లక్షలతో మన ఊరు- మనబడి మొదటి విడత కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రారంభించారు.గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలో మూతపడ్డాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు- మనబడి పథకంతో ఏడాది నుండి ఇంగ్లీష్ మీడియం విద్యతోపాటు, అనేక మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు, మూత్రశాలలు ,మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, డైనింగ్ హాలు, ప్రహరీ గోడలు, డిజిటల్ క్లాస్ రూమ్స్, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య, కమిషనర్ వెంకటయ్య ,ఎంఈఓ మాతృనాయక్, కౌన్సిలర్ లు మల్లేశ్వరి శ్రీశైలం, మహమ్మద్ రైస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. గోవర్ధన్ రావు, ఎస్ ఎం సి చైర్మన్ వెంకటయ్య, ఏఈ లస్కర్, పొన్నబోయిన సైదులు, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష పుష్పార్చన



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు అమావాస్య పురస్కరించుకొని అంతరాష్ట్రల వ్యాప్తంగా వేలాది మది భక్తులు తరలి వచ్చారు వేలాది మంది భక్తులతో చెరువుగట్టు దేవస్థానం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారు ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు.

పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ- నల్గొండ

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఈ నెల 25న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నా నిర్వహిస్తున్నందున ఈ పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టాప్రా రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవనంలో జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఆకాల మరణం పొందిన టాప్రా నాయకులు గంటా నర్సిరెడ్డి కి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 15, 16 తేదీలలో రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలని పేర్కొన్నారు. పాత విధానంలోనే హెల్త్ కార్డులను కొనసాగించాలని ఉద్యోగుల వేతనాలనుండి ఒక శాతం వసూలు చేయాలనే ఆలోచన మంచిది కాదని అన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వెల్ నెస్ సెంటర్లో వైద్య సేవలను మెరుగుపరచాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి అబ్దుల్ ఖాదర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పి.విద్యాసాగర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి వనం వాణిశ్రీ, సోమయ్య,వై. సత్తయ్య ,కె.వెంకట్ రెడ్డి, కార్యదర్శులు పి.వెంకటరెడ్డి, బిక్షమయ్య పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట

3
బుధవారం 22 మార్చి 2023

మహిళాఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల కోసం ఏర్పాటుచేసిన మహిళ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం స్టేట్ నోడల్ ఆఫీసర్ హరికృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఆరోగ్యపట్ల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర అశ్రతరెడ్డి, తారమ్మ చిన్ని, పాల్గొన్నారు.



'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం 27వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఎరగాని గురువయ్యగౌడ్‌తో కలిసి రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్‌చైర్మెన్ ఎరగని శ్రీనివాస్‌గౌడ్,బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్. అమర్నాథరెడ్డి, బెల్లంకొండ అమర్, కౌన్సిలర్లు జక్కుల సాంబయ్య, గంగరాజు సత్యనారాయణ, బెల్లం కొండ ఎల్లయ్య,వైద్యాధికారి సన, కంటివెలుగు వైద్యులు సీహెచ్. సృజన,సిబ్బంది ప్రభాకర్, స్వాతి పాల్గొన్నారు.





నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట

పేద విద్యార్థికి ఆర్థికసాయం అందించి మరొకసారి జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు చల్లా లక్ష్మీకాంత్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు.పట్టణంలోని చర్చి కాంపౌండ్‌లో ఆటో నడుపుతూ జీవనం కొన సాగిస్తున్న నిరుపేద అయిన ముస్లిం మైనార్టీకి చెందిన నజీర్ కుమారుడు న్యూమిలీనియం స్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్నాడు.ఫీజ్ కట్ట లేని పరిస్థితిలో ఉన్న అతను వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కర్నాకర్,చల్ల లక్ష్మీకాంత్‌ను సంప్రదించగా తక్షణమే స్పందించి మంగళవారం పాఠశాలలో విద్యార్థి సమక్షంలో కరస్పాండెంట్‌కు రూ.5వేల చెక్కును అందజేశారు.వీరు గతేడాది కూడా ఈ విద్యార్థికి ఆర్థికసాయం అందజేసిన విషయం విధితమే.ఈ కార్యక్రమంలో జ్యోతి కర్నాకర్, జానకిరాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగుతో పేదల జీవితాల్లో నూతన వెలుగులు

నవతెలంగాణ-సూర్యాపేట

సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం పట్టణంలోని 21,34,19 వార్డులలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు.అంధత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. పెద్ద ఆస్పత్రులకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు కంటి వెలుగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో పట్టణంలోని అన్ని వార్డులలో కంటి వెలుగు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రజలు కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్సలు చేయించుకుని మందులు, అద్దాలు పొంది కంటి సమస్యలను దూరం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టాకిషోర్, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కౌన్సిలర్ పోలగాని కవిత బాలుగౌడ్, మేడిపల్లి విక్రమ్, సుంకరిఅరుణ, రమేష్, బీఆర్‌ఎస్ నాయకులు సుంకరి రమేష్, తాహిర్, యాదగిరి, రజని,మెప్మా అధికారి రమేష్ నాయక్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ఎస్.ప్రసాద్, మెప్మా టీఎంసీలు శ్వేత,సువర్ణ, ఉమా,కంటివెలుగు టీం తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ జల దినోత్సవంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో మంగళవారం వీవై సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఆ సంస్థ ప్రతినిధి వంగాల రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ .నాగరాణి మాట్లాడుతూ మానవ మనుగడకు జీవకోటి ప్రాణాధారానికి నీరు ఎంతో ప్రాముఖ్యతమన్నారు.నీరు లేకపోతే మానవ మనుగడే కష్టతరమవుతుందని పేర్కొన్నారు.విశ్వం మొత్తంలో మూడు వంతుల నీరు ఒక భాగం మాత్రం భూమి ఉందన్నారు.అయినప్పటికీ నీటి కొరత సంభవిస్తుందని తెలిపారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నీటి సమస్య నీటిఎద్దడి ఏర్పడి తాగునీరు కోసం అనేక కష్టాలు పడుతున్న ప్రాంతాలను నిత్యం సామాజిక మాధ్యమాల్లో చూస్తూనే ఉన్నామని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రధానంగా నీటి సమస్య రావడానికి రకరకాల కారణాలవల్ల జల కాలుష్యం ఏర్పడి నీటి సమస్య వస్తుందని వివరించారు.ప్లాస్టిక్ వ్యర్థాలకు దూరంగా ఉండాలని రసాయనాల ఎరువుల ద్వారా వ్యవసాయాలు చేయకూడదన్నారు.కర్మాగారాలు ప్రజల ఆవాసాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ మండల కోఆర్డినేటర్ రావుల వీరబాబు, క్లస్టర్ కోఆర్డినేటర్ బద్దం భార్గవ్, ఉపాధ్యాయురాలు పద్మశ్రీ, మాధవి పాల్గొన్నారు.


రాష్ట్ర ర్యాంకులు సాధించిన 'జయ'

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సతీమణి చుక్కా లక్ష్మీబాయమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన చుక్కా లక్ష్మీభాయ్ సైన్స్ టాలెంట్‌టెస్ట్‌లో జయ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మంగళవారం పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు 3,7,15 ర్యాంకులతో పాటు 50 లోపు 15 ర్యాంకులు,100 లోపు 35 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు.8వ తరగతి నుండి స్టేట్ 3వ ర్యాంక్ సీహెచ్.అక్షయ్, 9వ తరగతి నుండి స్టేట్ 7వ ర్యాంక్ ఎండీ.అఫ్రజునైన,7వ తరగతి నుండి స్టేట్ 15వ ర్యాంక్ ఎస్‌కె.హీరా,తన్వీర్లు సాధించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన అధ్యాపకులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ ఎ జయవేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణులను అభినందించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

నవతెలంగాణ-సూర్యాపేట



వేప పూత,మామిడికాయ,చింతపండు వంటి ప్రకృతి అందించే షడ్రుచుల సమ్మేళనానికి ఉగాది పర్వదినం ప్రతీతి అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.అదే ప్రకృతి ఆశీషులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఆయన శ్రీ శోభకృత్ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. స్వరాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్న సీఎం కేసీఆర్ ఆశీషులతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మరింత పురోగతి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

జన చైతన్యయాత్రలను జయప్రదం చేయండి

- **సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి**

నవతెలంగాణ-నేరేడుచర్ల



ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయ పరిరక్షణ కోసం జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం నేరేడుచర్లలోని అరిబండిభవన్‌లో నిర్వహించిన నేరేడుచర్ల పట్టణ,మండల కమిటీల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయపరిరక్షణ కోసం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్యయాత్రలను జయప్రదం చేయాలని కోరారు.మోడీ, అమిత్‌షా నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ దేశమంటే అంబానీ, అదానిలా సొత్తుగా మార్చేశారన్నారు.నిత్యావసరధరలు, పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచుతూ కార్పొరేట్లకు వేలకోట్ల రూపాయల లాభాలను దోచిపెడుతుందన్నారు.రూ.లక్షల కోట్లు ఖర్చుపెట్టి బలోపేతం చేసిన ప్రభుత్వ రంగసంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని, భూములను, మార్కెట్లను, పరిశ్రమలను ఉపాధి కల్పించే రంగాలను పూర్తిగా కార్పొరేటీకరణ చేస్తున్నారని దుయ్యబట్టారు.అత్యంత ప్రమాదకరమైన విద్యుత్‌చట్టాలను అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తుందన్నారు.మోడీ విధానాల వల్ల ఏటా 12,600 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, ఏకకాలంలో రుణమాఫీలు చేయాలని, 2006 అటవీ హక్కు చట్టప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని రైతాంగం కోరుతున్నాప్పటికి కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు.ఒకే భాష పేరుతో హిందీ సంస్కృతాన్ని రుద్దుతున్నారన్నారు.విద్యలో జ్యోతిష్యాన్ని సంస్కృతాన్ని పాఠ్యాంశాలుగా మార్చారని, ఒకే మతం అంటూ హిందూయేతర మతాలపై దాడులు సాగిస్తున్నాయన్నారు.రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తూ న్యాయవ్యవస్థను కూడా తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారన్నారు. బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల నిరంకుశ వైఖరి కొనసాగిస్తూ ప్రజలను మతాలపేర, కులాలపేర, భాషల పేర విద్వేషాలను రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు.అందుకే అనేక బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,సీహెచ్.నర్సయ్య, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, కట్ట మధు, మర్రినాగేశ్వరరావు, అల్వాల శ్రీధర్, ముశం.నర్సింహ, మామిడి నాగసైదులు, బుడిగ ధనుంజయ, వాసా సంపత్, చలసాని అప్పారావు, అనెగంటి. మీనయ్యకృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తుంగతుర్తి

గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధిహామీ పనులు విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని,అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీడీ కిరణ్‌కుమార్ కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీచట్టం, సామాజికతనిఖీపై, నిర్వహించిన బహిరంగప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు ప్రతి గ్రామపంచాయతీలో కూడా ఉపాధిపనులను విస్తృతంగా చేపట్టాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని సూచించారు.కూలీలు నిబంధనల ప్రకారం పనులు చేసి తగిన వేతనాన్ని పొందాలన్నారు.మూడేండ్లలో మండలంలో రూ.16 కోట్ల ఉపాధి హామీపనులు జరిగాయన్నారు.కూలీలకు ఏమైనా సమస్యలు ఉన్నట్టయితే, వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ లచ్చీ రాంనాయక్, హెచ్‌ఆర్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, ఎస్‌టీఎం అజయ్‌కుమార్,ఎస్ఆర్పీ రమేష్,ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్,డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటిసైదులు, సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు నల్లు రామ చంద్రారెడ్డి,సర్పంచులు గుగులోత్‌ఈరోజీ, గుజ్జ పూలమ్మ యాదమ్మ, మాన్‌సింగ్,యాకునాయక్,ఏపీఓలు కృష్ణయ్యవెంకన్న,ఈసీ భిక్షం, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పచ్చడికి వేపపువ్వు దొరకట్లే...!

- **వైరస్‌తో మాడిపోయిన చెట్లు**
- **పువ్వు తెంపేందుకు జంకుతున్న జనం**
- **పచ్చడిలో వేసుకోవాలా ? వద్దా ?**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఉగాది నాటికి ఆకురాలి కొత్త చిగుళ్లు వేయడంతో పాటు పూత పూయాల్సిన వేప చెట్లు ఎండిపోయి కనిపిస్తున్నాయి.ఒకప్పుడు ఉగాది వచ్చిందంటే ఇంటి ఆవరణలోనో, ఇంటికి ఆ పక్కో, ఈ పక్కో దొరికిన వేపపువ్వు కానీ ఇప్పుడు వేప పువ్వు కోసం వెతుక్కోవాల్సి వస్తోంది.సూర్యాపేట జిల్లా పరిధిలో నాలుగేండ్ల కింద వేప చెట్లపై కనిపించిన వైరస్ ప్రభావం క్రమంగా పల్లెలకు విస్తరించింది.రాష్ట్రంలోని ప్రతి 10 వేప చెట్లలో 8 వైరస్ ప్రభావంతో మాడిపోయాయి.కొన్ని చెట్లు సగం ఎండిపోగా ఇంకొన్ని ఆకుపచ్చగా కనిపిస్తున్నాయి.పూర్తి ఆరోగ్యంగా ఉన్న చెట్లు ఎక్కడో ఒకటి, రెండే కనిపిస్తున్నాయి ఉన్నాయి.వాటికి కూడా చిటారు కొమ్మల్లో పువ్వు ఉంటోంది. పల్లెలు, పట్టణాలలో కాంక్రీట్? నిర్మాణాల కారణంగా వేపచెట్లు క్రమంగా మాయమవుతున్నాయి.

పచ్చడిలో వేసుకోవాలా ? వద్దా ?

తెలుగు సంవత్సరాది రోజు చేదు రుచులతో ఉగాది పచ్చడి చేసుకోవడం తెలుగు ప్రజల ఆచారం.ఇందులో కారం, పులుపు, వగరు, ఉప్పు, తీపి, చేదు ఇలా ఆరు రుచులతో ఉగాది పచ్చడి చేయడం ఆనవాయితీ. పులుపు కోసం చింతపండు, వగరు కోసం మామిడి పిందెలు, తీపి కోసం బెల్లం, చేదు రుచి వచ్చేందుకు వేపపువ్వును వాడుతారు. తెగుళ్ల బారినపడి చెట్లు ఎండిపోతుండడంతో వేప పూతను పచ్చడిలో కలుపుకోవాలా వద్దా అనే విషయంలో ప్రజలు వెనకాడుతున్నారు.



జన చైతన్యయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నూతనకల్

బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామిక రక్షణ కోసం సీపీఐ(ఎం) అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి కోరారు.మంగళవారం మండల కేంద్రంలోని తోట్ల మల్సూర్ స్మారక భవనంలో మాట్లాడుతూ ఈనెల 25,26 న ఈ యాత్ర జిల్లాకు రానున్నదని తెలిపారు. మోడీ,అమిత్‌షా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెడుతున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో మండల నాయకులు బత్తులజనార్దన్, ఎర్ర ఉప్పల్‌రెడ్డి, కూసు బాలకృష్ణ, దాసరి రవి, సామదామోదర్‌రెడ్డి, తొట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్: ఈ నెల 25న హుజూర్‌నగర్‌లో జరిగే జన చైతన్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం కోరారు.పట్టణపరిధిలోని అనుముల గూడెంలో నిర్వహించిన శాఖ సమావేశం అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరి ంచారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల మురళి, శంభయ్య, కుక్కడపు వెంకన్న, భద్రయ్య, గోవిందమ్మ తది తరులు పాల్గొన్నారు.

చిలుకూరు: సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్యయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి నాగాటి చినరాములు కోరారు.మండలంలోని కొండాపురం గ్రామంలో జన చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, కొండాపురంఉపసర్పంచ్ యాదాల వీరస్వామి, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి భాష్యం లింగమల్లయ్య, గుండపనేని సీతయ్య, నిమ్మలసైదులు, కీత నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



నిరుపేద దక్కలి కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో నివసిస్తున్న నిరుపేద దక్కలి కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం వివక్షకు గురవుతున్న దక్కలి కుటుంబలతో కలిసి సూర్యాపేట కలెక్టరేట్ లో ఏఓ శ్రీదేవికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసి మాట్లాడారు.మునగాల మండలకేంద్రంలో నిలువ నీడలేని దక్కలి కులస్తులకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని, లేనిచో ఇండ్ల స్థలాలు ఇచ్చి,ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలని కోరారు.అదేవిధంగా రేషన్‌కార్డులు పంపిణీ చేయాలన్నారు.ఈ కులస్తులు సామాజిక వివక్షకు గురై, బతక లేని పరిస్థితిలో ఉన్నారన్నారు.వెంటనే ప్రభుత్వాధికారులు విచారణ చేసి చర్యలు తీసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, యేశోబు,సావిత్రి, మంగమ్మ, రాజీ తదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దందా?

- **లబ్ధిదారుల లిస్టు ప్రకటించని అధికారులు**
- **డబ్బులిస్తేనే డబులు బెడ్రూం ఇండ్లు**

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో డబ్బులిస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తున్నారా అన్న ప్రశ్నకు అధికారులే సమాధానం చెప్పాలి.మంగళవారం అంబేద్కర్ కాలనీలో బాధితులు ఆందోళన చేశారు.మూడు రోజులు అవుతున్న లబ్ధిదారుల వివరాలు తెలపకపోవడం పై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి.డబుల్ బెడ్ రూమ్ డ్రాలో చనిపోయిన వ్యక్తికి కూడా వచ్చిందని, ఆర్పీలకు,కౌన్సిలర్ బంధువులకు, కౌన్సిలర్లకు వచ్చాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనాగానీ డ్రాలో అధికారులు మహిళల కళ్ళు కప్పి మోసగించారని చర్చించుకుంటున్నారు.ఇప్పటికే అనేకమంది మహిళలు నిరసనలు తెలిపారు.వారిని మెప్పించడం కోసం ఆర్డీవో కార్యాలయంలో వారి పేర్లు రాసుకుని మరో స్కీములో మీకు అవకాశం కల్పిస్తామని నమ్మబలికి వారిని పంపించారు.మూడు రోజులు గడుస్తున్న లిస్ట్ ఇవ్వకపోవడం ఏంటని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు.ఎన్నో ఏండ్లుగా తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని ఎదురుచూసి ఎదురుచూసి తీరా రాకపోయేసరికి మహిళలు కన్నీరుమున్నీరవుతున్నారు.ఇప్పటికే నాయకులు ఆశావాహుల వద్దకు వెళ్లి భేరసారాలు సాగిస్తున్నారన్నారు.రూ.లక్ష నుండి రూ.2 లక్షల వరకు కడితే ఇండ్లు వస్తదని ఆశచూపిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.పై అధికారులు స్పందించి పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



పట్టణంలో గ్రీనరి ఎక్కువగా పెంచాలి

- **కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను మాసంతానికి పూర్తి చేయాలని కలెక్టర్ యస్.వెంకట్రావ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్ల విస్తరణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ఎంజీరోడ్డు తరహాలో అన్ని రోడ్లలో గ్రీనరీ మరింత పెంచాలన్నారు.అలాగే ప్రజారవాణా వ్యవస్థకు ఎక్కడకూడా ఇబ్బందులు కలగకుండా నాణ్యతాప్రమాణాలతో చేపట్టాలని ఆదేశించారు.పట్టణంలో గల మున్సిపల్ పార్కులలో పారిశుధ్యపనులు చేపట్టి సుందరీకరణగా ఉంచాలని సూచించారు. అనంతరం ఎంజీరోడ్డు, కోర్టుచౌరస్తా పలు ప్రాంతాలలో రోడ్లను పరిశీలించి సూచనలు, సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మహిళా సాధికారతలో సెర్ప్‌పాత్ర ఎంతోకీలకం

- **ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళ సాధికారతలో సెర్ప్ ఉద్యోగులు చేసిన కృషి ఎంతో కీలకమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆయన సెర్ప్ ఉద్యోగులతో కలిసి క్షీరాభిషేకం నిర్వహిచారు.అనంతరం ఆయన మాట్లాడారు. వారికి పేస్కేల్ ఇవ్వడం కోసం జీఓ 11 విడుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు.దాదాపు 25 ఏండ్లుగా సెర్ప్ ఉద్యోగులు ఎదురుచూస్తున్న పే స్కేల్ పెంచే ప్రయత్నం ఏ ప్రభుత్వం చేయలేదన్నారు.అనంతరం ఎమ్మెల్యేను సెర్ప్ జిల్లా ప్రతినిధులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగులసంఘం నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో ప్రతిరోజు పండుగ రోజే


నవతెలంగాణ-సూర్యాపేట

ఉగాది పండుగ అంటేనే షడ్రుచుల సమ్మేళనం అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.చిరు వేప పూత.. మామిడి కాత.. పులుపులో పులకింతతో పాటు ఆరు రుచులతో పాటు ఆనందంగా ఆరంభించే తెలుగు నూతన సంవత్సరమే ఉగాది పండుగ అని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రతిరోజు పండుగ రోజుగా మారిందన్నారు.మంత్రి సారథ్యంలో సూర్యాపేట పట్టణ దినదిన ప్రవర్తమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చెప్పారు.సూర్యాపేట మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు ప్రజలకు ఏం కావాలో ముందే తెలుసుకొని ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నామన్నారు.

చికిత్స పొందుతూ మరో విద్యార్థి మృతి

నవతెలంగాణ-చివ్వెంల

ఈనెల 16న మండలకేంద్రంలోని దీవెన ఫార్మసీ కళాశాల భవనంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో నీటిసంపు గోడ కూలిన సంఘటనలో ఓ విద్యార్థి మృతి చెందిన విషయం తెలిసిందే.తాజాగా మంగళవారం మధ్యాహ్నం మరో విద్యార్థి కొప్పుల యశ్వంత్ (12) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శాలిగౌరారం మండలం ఎస్.లింగోటం గ్రామానికి చెందిన యశ్వంత్ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.నాగారం మండలానికి చెందిన మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే, బీసీ వెల్ఫేర్ బాలుర వసతిగృహంలో అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు పోయాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం ఉన్న టాయిలెట్స్ కూడా నాసిరకంగానే నిర్మించారని పలువురు ఆరోపిస్తున్నారు.దీంతో మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో గోడకూలి మృతి చెందిన విద్యార్థుల సంఖ్య రెండు చేరుకుంది.ఇప్పటికైనా ప్రభుత్వ వసతిగృహాలలో ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
బుధవారం 22 మార్చి 2023

క్షయ వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈనెల 24న టీబి దినోత్సవ సందర్భంగా క్షయ వ్యాధి పై అవగాహనా కార్యక్రమం డాక్టర్ నవీన్ కుమార్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు సాయంత్రం పూట జ్వరం ఆకలి, బరువు తగ్గడం చాతి నొప్పి తేమడాలో రక్తం పడటం ఉన్నట్లయితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ఓ ధరణి కుమార్ ,హెచ్ఈఓ యాకయ్య , డీపీఎంఓ జ్యోతి , డీపీఎం సైదులు, ఎస్‌టీఎస్ జ్యోతి ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ సరుకుల పంపిణీ

నవ తెలంగాణ -భువనగిరి

అల్ ఇమాం విద్యా సంస్థ (అల్ ఇమాం ఎడ్యుకేషన్ సొసైటీ) వితంతువుల సంరక్షణ సంఘం అధ్యక్షుడు షహీద్ ఫహీం హైదరాబాద్ సౌజన్యంతో పేద ముస్లిం మైనార్టీలకు రంజాన్ సరుకులు పంపిణీ చేశారు. మంగళ వారం భువనగిరి లోని పారిశ్రామిక వాడ (ఇండస్ట్రియల్ ఏరియా)లో అల్ ఇమాం సంస్థ డైరెక్టర్, భువనగిరి ప్రాజెక్టు ఇన్‌చార్జి సయ్యద్ రజా హుస్సేన్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది పేదలకు రంజాన్ గిఫ్ట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యుడు సయ్యద్ అద్నాన్ రజా, షియా ముస్లిం సంఘం బోధకులు షమ్స్ అబ్బాస్ నఖ్వీ, మత పెద్దలు పాల్గొన్నారు.

విష జ్వరాల బారిన ప్రజలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

అకాల వర్షాలు కారణంగా వాతావరణంలో పెను మార్పులు, ఫిబ్రవరి ,మార్చి నెలలలో మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా, డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు విష జ్వరాల బారినపడుతున్నారు. మండల కేంద్రంతోపాటు , బహదూరుపేట సాయి గూడెం ,వివిధ వార్డుల్లో జ్వర పీడితుల సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వ ప్రయివేట్ ఆసుపత్రులకు ప్రజలకు క్యూ కడుతున్నారు. జ్వర పీడితులకు వాంతులు , విరేచనాలు, కడుపునొప్పి, వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం వంటి కేసులు అధికంగా నమోదు అవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. మాస్కులు ధరించకపోవడం, కరోనా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించకపోవడం, పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడం చిన్న పిల్లలు మట్టిలో ఆడుతూ చేతులు కడుక్కో పోవడం కారణంగా తిన్న ఆహారం కలుషితమై వాంతులు ,విరోచనాలు కావడానికి ఆస్కారం ఉంటుందని వైద్యులు



అంటున్నారు. బీపీ, డయాబెటిక్ దీర్ఘ కాలిక వ్యాధులు ఉన్నవారు, వృద్ధులు, గర్భిణులు ఆరు బయట తిరగకపోవడమే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. విద్యార్థులకు ఒంటిపూట పాఠశాలల నుండి ఎండలోనే ఇంటి వద్దకు చేరుకోవడం జరుగుతుంది. ఎండ దెబ్బ తగలడంతో జ్వరాలు వస్తున్నాయని పేర్కొంటున్నారు. మరో 20 రోజుల పాటు వాతావరణ పరిస్థితులు విషపూరితంగా ఉంటాయంటున్నారు.

విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్

అకాల వర్షాల కారణంగా వాతావరణంలో పెను మార్పులు వచ్చాయి. కోల్డ్, వైరల్ ఫీవర్ దోమల కారణంగా విష జ్వరాలు వస్తున్నాయి. మాస్కులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ధరించాలి. జ్వరాలతో శ్వాస సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది చల్లటి వాతావరణంలో వాము వాటర్ , గోరువెచ్చని నీరు ప్రతి ఒక్కరూ తాగాలి. రోగనిరోధక శక్తి పెంచేందుకు విటమిన్లు, ప్రోటీన్లు కలిగిన పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. విటమిన్ సీ, డీ3 కాల్షియం వంటి మాత్రలు వేసుకోవాలి. మరో 20 రోజులపాటు వాతావరణ పరిస్థితులు బాగా లేవు. గతంలో ఎన్నడలేని విధంగా వాతావరణంలో పెను మార్పులు సంభవించాయి. ఆహారాన్ని ఎప్పటికప్పుడు వేడివేడిగా తీసుకోవాలి.

28న భువనగిరిలో బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల సంక్షేమం, మతసామరస్యం, లౌకిక ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర ఈనెల 28న భువనగిరి పట్టణానికి వస్తున్నదని, పట్టణంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జిట్టా అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోజ్వల చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భువనగిరి ప్రాంత ఉద్యమానికి వన్నెతెచ్చిన కామ్రేడ్ దుంపల మల్లారెడ్డి స్మారకార్థం పట్టణంలో నిర్మించిన స్మారక భవనం, సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం 28న ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజలు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గసభ్యులు కొండ అశోక్,మండల కమిటీ సభ్యులు ఎల్లంల వెంకటేష్, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, సిలువేరి ఎల్లయ్య కొండాపురం యాదగిరి, నరాల చంద్రయ్య,కూకుట్ల క్రిష్ణ, మండల నాయకులు చంద్రమౌళి, శివ పాల్గొన్నారు.

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం రాష్ట్ర అభివృద్ధికి బంగారు బాటలు

ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



నవతెలంగాణ -ఆలేరుటౌన్

స్వస్తిశ్రీ శుభకృత్ నామ ఉగాది నూతన సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అన్ని రంగాలలో రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ , బీఆర్ఎస్ జాతీయ మీడియా ప్రతినిధి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంగళవారం ఆశాభావం వ్యక్తం చేశారు. నవ తెలంగాణతో ఆమె మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతుబంధు, కంటి వెలుగు, రైతు బీమా, విద్యా వైద్యం ,ఉపాధి అవకాశాలు, ఐటి , హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుతో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఆదర్శంగా నిలిచిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ ఎన్నికైన తన భర్త గొంగిడి మహేందర్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులు అభివృద్ధి చెందేలా పనిచేస్తున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ , సాగు ,తాగునీరు అందించేందుకు గంధ మల్ల రిజర్వాయర్ సాధన కొరకు కృషి చేస్తున్నానన్నారు. రాష్ట్ర , జిల్లా , నియోజకవర్గ ప్రజలకు శుభకృత్ నామ ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

ఉప్పలయ్యను పరామర్శించిన జహంగీర్

నవతెలంగాణ -ఆలేరు



అనారోగ్యంతో బాధపడి కోలుకుంటున్న సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దాసి ఉప్పలయ్యను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఉప్పలయ్యను పరామర్శించిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ. ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, కాసుల నరేష్ మండల నాయకులు సంగి రాజు,గానగని మల్లేశంఉన్నారు.

అమ్మకాలు పెంచేందుకు కసరత్తు


నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు ఎక్సైజ్ పరిధిలోని ఆలేరు, రాజపేట, మోట కొండూరు, తుర్కపల్లి ,యాదగిరిగుట్ట 22 మద్యం దుకాణాల్లో మద్యం అమ్మకాలు పెంచేందుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తగిన కసరత్తు చేస్తున్నామని ఎక్సైజ్ సీఐ టి.దీపిక అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మద్యం అమ్మకాలు ఆలేరు ఎక్సైజ్ పరిధిలో 10 నుండి 20 శాతం వరకు అమ్మకాలు పెంచాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయన్నారు. నకిలీ మద్యం అమ్మకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సారా నిషేధం సంపూర్ణంగా అమలు జరుగుతుందన్నారు . మద్యం షాపులలో ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి మాసాలలో బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహించి ఆరు కేసులు నమోదు చేశామన్నారు. నెల రోజులుగా కల్లుగీతా పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఎక్సైజ్ పరిధిలో 69 సొసైటీలు ఉండగా, ఆలేరు, బాహుపేట సొసైటీలకు ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 67 సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు.సకాలంలో ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు.

గౌతమ్ స్కూల్‌లో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గౌతమ్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులు ఉగాది వేడుకలను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మామిడి తోరణాలు కట్టి ఉగాది పచ్చడి చేసి పూజారి వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చిందం గణేశ్వర్ విద్యార్థులకు నూతన సంవత్సరం గురించి వివరంచారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చిందం శ్రీలేఖ, ఉపాధ్యాయులు జిలాని, అక్షిత, రంగయ్య, సతీశ్, మనోహర్, మాలతి, మమత, సరోజ, వసంత, శాలిని, నవిత, సంతోష, వైష్ణవి, రవి పాల్గొన్నారు.



దామోదర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గుంతకండ్ల దామోదర్‌రెడ్డిని మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, భీష్మారెడ్డి, వెంకటొరెడ్డి, నారాయణరెడ్డి, ఆంజనేయులు, అమృతారెడ్డి, కర్నాటి శంకరయ్య, కానుగుల వెంకటయ్య, భీమిడి మోహన్‌రెడ్డి, పాండురంగాచారి, రాజయ్య, రజాక్, ఆగయ్య, వసంత, బుచ్చయ్య పాల్గొన్నారు.



రెండు పూటలా అన్నం తింటుంది మన రాష్ట్ర ప్రజలే...

- దిక్కు దివాన లేని పార్టీ కాంగ్రెస్
- మోడీ లాంటి శత్రువులు దుర్మార్గమైన ప్రచారం చేస్తున్నారు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి
- బీఆర్ఎస్ ర్యాలీ, ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ- రామన్నపేట

దేశంలోని అనేక రాష్ట్రాలలో మన తెలంగాణ రాష్ట్ర ప్రజల లాగా రెండు పూటలా అన్నం తినడం లేదని, సుభిక్షంగా ఉన్నది తెలంగాణ ప్రజలేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెపి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అంతకుముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాల గురించి కులంకషంగా వివరించాలన్నారు. రామన్నపేట మండలంలో ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్టు, రైతు బంధు, రైతు బీమా, సీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు ఇతర సంక్షేమ పథకాల ద్వారా వందల కోట్ల రూపాయల లబ్ధి ప్రజలకు చేరిందని ఆయన అంకెల రూపంలో కార్యకర్తలకు వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే, బీఆర్ఎస్‌వల్లనే నేడు రాష్ట్రం నుండి దరిద్రం పారిపోయిందని తెలిపారు. మోడీ సొంత రాష్ట్రంలోని గుజరాత్‌లో 35 శాతం మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఆరోపించారు. 130 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో 45 కోట్ల మంది ప్రజలు ఆకలి బాధలు పడుతున్నారన్నారు. దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు తమ రాష్ట్రాలలో అమలు కావాలని వారు ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఆదానికి మోడీ బినామీ అని, దేశ సంపదను కుబేరులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దిక్కు దివాణం లేని పార్టీని, ఆ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మోడీని అనుకరిస్తున్నారని ఆయన విమర్శించారు. మూడిలాంటి శత్రువులు బీఆర్ఎస్ పార్టీని అప్రతిష్ట పాలు చేయడానికి దుష్ప్రచారాన్ని సాగిస్తున్నారని ప్రజలు నమ్మొద్దని కోరారు. తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని, ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి గతంలో ఎప్పుడు జరగలేదన్నారు. వ్యవసాయం దండగ అంటే పండగ చేసి చూపిన వీరుడు కేసీఆర్ ఆయన కొనియాడారు. మండలంలో 7651 మందికి 2016, కొందరికి 3016 రూపాయల చొప్పున ఆసరా పెన్షన్లు అందుతున్నాయని, 1868 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం కింద అందించామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద 698 మందికి సహాయం చేయగా, రైతుబంధు ద్వారా 1578 మందికి పెట్టుబడి సహాయం అందిందని, 167 మందికి రైతు భీమా వర్తించిందని ఆయన తెలిపారు. 148 మందికి కెసిఆర్ కిట్టు అందజేశామని, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మెన్లు బండా నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహా రెడ్డి హాజరై బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్, వివిధ గ్రామాల సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నరసింహారెడ్డి, కాటేపల్లి సిద్ధమ్మ, ముత్యాల సుజాత, మెట్టు మహేందర్ రెడ్డి, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, దోమల సతీష్, గొరిగే నరసింహ, గాదె పారిజాత, ఏనుగు పుష్పమ్మ, గోగు పద్మ, నాయకులు పున్న జగన్మోహన్, అంతటి రమేష్, బద్దుల రమేష్, మామిళ్ళ అశోక్, జాడ సంతోష్, కునూరు ముత్తయ్య వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణవేణి కరస్పాండెంట్‌పై ఫోక్సో చట్టం కింద కేసు పెట్టాలి

నవతెలంగాణ - భువనగిరి



బాలికలను లైంగికంగా వేధిస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్‌పై ఫోక్సో చట్టంకింద కేసు నమోదు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె పాఠశాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు చేసిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. బాలికలతో అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు వాష్‌రూమ్స్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం సిగ్గుచేటైన విషయం అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి సభ్యసమాజం తలదించుకునే ఇలాంటి పనులు చేయడం బాధాకరమన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దుచేసి, ఫోక్సో కేసు నమోదు చేయాలి

భువనగిరిరూరల్ : బాలికలను లైంగిక వేధింపులకు గురి చేసిన, భువనగిరి పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి, జిల్లా బాలల పరిరక్షణ కమిటీ కి ఆయన వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం బాలల హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం, బాలికలను లైంగిక వేధింపులకు గురి చేయడం పరిపాటిగా మారిందన్నారు. గతంలో చౌటుప్పల్ మండల కేంద్రము లో ఇలాంటి దుచ్చర్యలకు పాల్పడిన, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ప్రజల చేతిలో దెబ్బలు తిన్నారని ఆయన గుర్తు చేశారు. ఆలస్యంగా పాఠశాలకు వచ్చిన విద్యార్థులను విపరీతంగా కొట్టడం లాంటి చర్యలకు పాల్పడుతున్న కరస్పాండెంట్ రఘు వెంకట సురేష్ పై పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కొండ కింద పుష్కరిణిలో భక్తుడు మృతి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదగిరిగుట్టలో భక్తుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీపుష్కరిణిలో మంగళవారం ఉదయం స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు ఫిట్స్ రావడంతో.. గుండంలోని నీటిలో మునిగి ఓ భక్తుడు చనిపోయాడు. ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం అమరచింత గ్రామానికి చెందిన సయ్యద్ మౌలాలి(19) తల్లితో కలిసి లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం సోమవారం సాయంత్రం యాదగిరిగుట్టకు వచ్చాడు. మంగళవారం ఉదయం స్వామివారిని దర్శించుకునే ప్రక్రియలో భాగంగా.. స్నానం చేయడం కోసం తల్లీకొడుకులు కొండ కింద ఉన్న లక్ష్మీపుష్కరిణి వద్దకు వెళ్లారు. గుండంలో తల్లి స్నానం ముగించుకుని చీర మార్చుకోవడం కోసం డ్రెస్సింగ్ రూంలోకి వెళ్లింది. ఇదే సమయంలో గుండంలో స్నానం చేస్తున్న కొడుకు మౌలాలికి ప్రమాదవశాత్తు ఫిట్స్ రావడంతో.. పుష్కరిణిలోని నీటిలో పడిపోయాడు. నీటిలో పడడాన్ని ఎవరూ గమనించకపోవడంతో.. నీటిలో మునిగి అక్కడికక్కడే చనిపోయాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. భువనగిరి ఏరియా హాస్పిటల్ లో పోస్టుమార్టం నిర్వహించి బాధిత ఫ్యామిలీకి అప్పగించారు.

పుష్కరిణిలో సంప్రోక్షణ పూజలు

యాదగిరిగుట్టలో భక్తులు స్నానం చేయడం కోసం ఏర్పాటు చేసిన లక్ష్మీపుష్కరిణిలో మంగళవారం ఉదయం ఓ వ్యక్తి చనిపోయిన కారణంగా.. గుండంలోని నీటిని మొత్తం ఖాళీ చేసి సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. అనంతరం గుండంలో కొత్త నీటిని నింపి స్నానాలు చేయడానికి భక్తులను అనుమతించారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- నర్సరీల నిర్వహణ పట్ల కార్యదర్శుల పై ఆగ్రహం
- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-గుండాల



ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన మహిళలతో ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడంకోసం ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టారని, ఈకార్యక్రమం ద్వారా మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తారని తెలిపారు. గ్రామాలలో ఆశా వర్కర్ల ద్వారా ఆరోగ్య మహిళా కేంద్రాలలో నిర్వహించే పరీక్షల వివరాలను క్షేత్రస్థాయిలో మహిళలకు తెలిసేలా పనిచేయాలని,ఆసుపత్రులలో అవుట్ పేషెంట్ల సంఖ్యను పెంచాలని,గ్రామ సభల ఏర్పాటు ద్వారా మహిళలతో సమావేశమై వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవాలని, తగిన సలహాలు అందించాలని తెలిపారు. ఈ ఆరోగ్య మహిళా కేంద్రంలో జరిగే పరీక్షల వివరాలను మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్,జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్ లు మండల కేంద్రానికి ప్రత్యేక 108వాహనం ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో రికార్డులను,సిబ్బంది పనితీరు పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.మండల కేంద్రంతో పాటు పాచిల్ల గ్రామాల నర్సరీల నిర్వహణ,పనితీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.పల్లే ప్రకృతి వనం,నర్సరీలను పరిశీలించిన ఆమె వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మొక్కల రక్షణ కోసం షేడ్ నెట్ పెట్టాలని,ఎప్పటికప్పుడు వాటరింగ్ చేపట్టాలని, బెడ్లలో కలుపు మొక్కలు లేకుండా చూడాలని,నర్సరీ చుట్టుపక్కలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాల్సిందేనంటూ అసహనం వ్యక్తం చేస్తూ వెళ్ళిపోయారు.ఈకార్యక్రమాల్లో తహశీల్దార్ జ్యోతి,ఎంపీడీవో శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శులు రమేష్,మౌనిక,ఫీల్డ్ అసిస్టెంట్ నవనీత తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంతోపాటు ఆ గ్రామ రెవెన్యూ పరిధిలోని అంకిరెడ్డిగూడెం, జిల్లేడుచెల్క గ్రామాల్లో ఈ నెల 19న వచ్చిన వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ భారతీయ కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు బి.మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు మంగళవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడారు. వడగండ్ల వానతో చేతికి వచ్చిన వరి, పండ్ల తోటలు, కూరగాయల తోటలు మొత్తం నేలపాలయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కడారి అయిలయ్య, యాదిరెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, లింగస్వామి, అశోక్‌రెడ్డి, కల్పన, స్వప్న, సాయికుమార్‌గౌడ్, గణేశ్, శంకర్ పాల్గొన్నారు.

ప్రతి వికలాంగునికీ పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలి

నవతెలంగాణ- వలిగొండ

ప్రతి వికలాంగునికీ పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. మంగళవారం మండగలకేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం అధ్యక్షులు ఎర్ర బజార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వికలాంగునికి ఉచిత కరెంటు ఇవ్వాలని, వికలాంగులకు గ్రామపంచాయతీ నుంచి ఎమ్మెల్యే ఎంపీ వరకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులు కందుల కృష్ణమూర్తి అధ్యక్షులు ఎర్ర బజార్ ,ఉపాధ్యక్షులుగా నక్కల శిశిధర్ రెడ్డి ,ఎలిమినేటి స్వామి, విద్యావతి ప్రధాన కార్యదర్శిగా గొర్ల స్వామి సహాయ కార్యదర్శులుగా కీర్తి వెంకటేశం , పూలపాక నరసింహ,ఎదురుగట్ల కొమరమ్మ,పత్తి హారిక ,కోశాధికారిగా ఇంజమూరి స్వామి లను ఎన్నుకున్నారు. అనంతరం వికలాంగులకు బస్ పాసులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలోయాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ బస్ పాస్ ఇంచార్జి తెల్ల వెంకటేశం నక్కల నరేందర్ రెడ్డి యాట అశోక్ ఎడవెల్లి గోపయ్య నోముల ప్రవీణ్ మేడగోని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు .

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 20 లక్షలు మంజూరు కావడంతో గ్రామ సర్పంచ్ వంగాల శ్రీశైలం సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండి రజిత రాజు, సత్యనారాయణ, , అంజయ్య, సవిస్తే ,నాయకులు మురళి ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం అభివృద్ధి కోసం నిధుల కేటాయింపు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మున్సిపల్ కేంద్రంలో మంగళవారం పురపాలక సంఘం అధ్యక్షులు వస్పరి శంకరయ్య, కమిషనర్ మారుతీ ప్రసాద్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ అధికారులతో 2023 ,24 సంవత్సరం బడ్జెట్ సమావేశం బడ్జెట్ ప్రవేశపెట్టి కౌన్సిలర్ల సమక్షంలో ఆమోదించారు. బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.1330,50 లక్షలు ప్రవేశపెట్టినట్టు తెలిపారు. 196.00 లక్షలు పారిశుధ్య నిర్వహణ కోసం రూపాయలు 50.35 లక్షలు విద్యుత్ బిల్లులు నిమిత్తం, 85.50 లక్షలు 10శాతం గ్రీన్ బడ్జెట్ హరితహారంకోసం, 50. 40 లక్షలు ,అభివృద్ధి చెందని బలహీన వర్గాల ప్రాంతాలలో మౌలిక వసతుల కోసం 18.36 లక్షల కేటాయించారు. మిగిలిన సీసీ రోడ్లు , మురుగు కాలువలు వాటర్ వర్క్స్ పార్కులు, వైకుంఠధామాల అభివృద్ధి, మరుగుదొడ్ల నిర్మాణం, వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మెన్‌ఎం. మాధవి , కౌన్సిలర్లు సునీత , దయామని, బి. రాములు, జి సమంత, ఎస్. భూపతి, నరసింహులు, డి.నాగలక్ష్మి, సునీత, శ్రీకాంత్, జె.శ్రీకాంత్, బి.లత, ఎండి రియాజ్ ,ఎస్ రాజేష్ , రాణి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలో ఈనెల 23 నుండి 30 వరకు భగత్‌సింగ్,రాజుగురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతులను ఊరు వాడలో జరపాలని కోరుతూ పీవైఎల్ మండల అధ్యక్ష కార్యదర్శులు పిడమర్తి సురేష్,కళంచెర్ల శ్రీను మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపెన్‌పహాడ్ ఉపసర్పంచ్ కళంచెర్ల చంద్రయ్య, శ్రీను, రమేశ్, యాదయ్య పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నీలికొండ వెంకటేశ్వర్లు, 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత కోరారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహిస్తామని, ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్యాంసుందర్‌రెడ్డి, ఆప్తమాలజిస్ట్ జే.నవ్య డీఈఓ నాగిని, ఏఎన్‌ఎం సునీత, ఎం.రేణుక, ఆశావర్కర్లు కే.రాజశ్రీ, కె.విజయనిర్మల, ఈ. సరిత విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్ళ గ్రామంలో కంటి వెలుగు రెండవ దఫా కార్యక్రమాన్ని సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహారాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ మాజీసర్పంచ్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు,పల్లె దావకాన వైద్యురాలు కళ్యాణి. డీఈఓ పూర్ణ .పంచాయతీ కార్యదర్శి నరేష్. ఏఎన్‌ఎం చంద్రకళ,రజిత,శిరీష,బి ఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎల్లావుల నాగయాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షులుఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుర్రి కాశయ్య,వార్డుసభ్యు లు కాటాల జ్యోతి లింగరాజు,ఎల్లవల శ్రీదేవి నాగయ్య,బైరి నాగ.పాతకోటి నాగయ్య,కుక్కల రమణ సైదులు, కొత్తూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటరూరల్ : అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు అన్నారు.మండలపరిధిలోని జాటోతండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ హేమలత, ఎంపీటీసీ మామిడి కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ ధరావత్ సుక్కమ్మ వైద్యాధికారి స్రవంతి, క్యాంపు మెడికల్ అధికారి డాక్టర్ విజయ సూపర్వైజర్లు సబితా, స్వరూప,కార్యదర్శి సతీష్, ఏఎన్‌ఎంలు స్వరూప, జ్యోతి పాల్గొన్నారు.

విభజన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఏపీ రాష్ట్ర పునర్విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు గన్న చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రం ఏర్పడి 9 ఏండ్లవుతున్నా కేంద్రం ఇచ్చిన హామీలు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,ములుగు గిరిజన విశ్వవిద్యాలయం తదితర హామీలలో ఈ ఒక్కటి కూడా నెరవేరలేదన్నారు. ఈనెల 25 నుండి సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా పాదయాత్ర 12 రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఏప్రిల్ 14వ తేదీ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పాదయాత్ర ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరిబాబు, ధనుంజయనాయుడు. పోగల వెంకటేశ్వర్లు,దేవర మల్లేశ్వరి, వి.నారాయణరెడ్డి,పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రమేష్‌పాల్గొన్నారు.

కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్‌శక్తులకు..

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ శక్తులకు పెట్టె కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించడమే కార్మికుల లక్ష్యమని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగకృష్ణ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తలపెట్టిన సీఐటీయూ, వ్యవసాయ కార్మికసంఘం, రైతుసంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మజ్దూర్- కిసాన్ సంఘర్షణ ర్యాలికి కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణకార్మికసంఘం మండల నాయకులు రణపంగవెంకన్న, జానీ, పుల్లయ్య, రాములు, జార్జి, సైదులు, సీమోను, విద్యాసాగర్, కృష్ణయ్య రమేశ్, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పికొడదాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పికొడదామని ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్షులు గుంజ దుర్గాప్రసాద్ అన్నారు.మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ఐదవ మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సైదులు, ఉపేందర్, గోవిందరాజు, రామారావు, మట్టయ్య, సురేష్, శివప్రసాద్, గురవయ్య, వీరయ్య సైదులు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో మౌలికవసతులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందజేస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రభుత్వాస్పత్రుల్లో నాణ్యత గల పరికరాలతో అన్ని రకాల వ్యాధులకు ప్రభుత్వమే వైద్యం చేస్తుందన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రి జగదీష్‌రెడ్డి కృషితో అన్ని వసతులు కల్పించామన్నారు.ప్రతి మంగళవారం జరిగే 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్రవంతి, ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మ, సర్పంచులు శాలిభాయ్, నూనావత్ బోడి, తహసీల్దార్ శేషగిరిరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏపీఓ రవి,



మండలవిద్యాధికారి రవి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఏపీఎంఅజయ్, సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఏఎన్‌ఎం వీరమ్మ, స్టాఫ్‌నర్సు సుజాత, బాలుమల్లు, రవి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

యాసంగిలో రైతులు పండించిన పంట కోతలకు వస్తున్నందున ప్రభుత్వం వెంటనే అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఐ అనుబంధం తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు నాగులు, నర్సింహారావు,రాంబాబు, పుల్లయ్య సైదయ్య, మాతంగి ప్రసాద్, నాగేశ్వరరావు, అప్పారావు, రామకృష్ణ ఉన్నారు.

అంధత్వరహిత తెలంగాణే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

కంటి వెలుగు పథకం ద్వారా ప్రజల కంటి సమస్యలు దూరం చేసి,అంధత్వరహిత తెలంగాణగా మార్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.మంగళవారం మండలపరిధిలోని రామన్నగూడెంతండా గ్రామపంచాయతీలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ గుగులోత్ కాంతమ్మ రాములునాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంగోత్ నరేష్,మండల వైద్యాధికారి డాక్టర్ నాగునాయక్,డాక్టర్ ఉదయ ప్రణవి,ఆప్తాలమిక్ ఆఫీసర్ నబీపాషా,బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు ధర్మదీప్లానాయక్,గాజులయాదగిరి, రాములు, మల్సూర్, హెచ్‌ఈఓ సముద్రాల సూరి,పీహెచ్‌ఎన్ సైదమ్మ, హెల్త్ అసిస్టెంట్లు గాజులసోమయ్య, యాదగిరి, చారి, ఏఎన్‌ఎంలు,ఆశావర్కర్లు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

23న జర్నలిస్టుల సమస్యలపై ఆందోళన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

జర్నలిస్ట్ యూనియన్ ఆదేశాల మేరకు మార్చ్ 23న ఆర్డీవో కార్యాలయాల ముందు జర్నలిస్టుల సమస్యలపై నిర్వహించనున్న సేవ్ జర్నలిజం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోలానాగేశ్వరరావు కోరారు.మంగళవారం పట్నంలో జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఆర్డీఓ కార్యాలయాల ముందు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు టీవీఎల్, డి.దయాకర్‌రెడ్డి, శ్రీనివాసచారి, పిల్లలమర్రి శ్రీనివాస్, తరామనాదం, దేవరంరాంరెడ్డి, శేషం రాజు, ఆర్‌పీగౌడ్ ,కె.అంజయ్య, డి.వెంకట్‌రెడ్డి, సీహెచ్.రవేశ్, రామకృష్ణ, ఇందిరాల రామకృష్ణ,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఉగాది వేడుకలు జరుపుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, వైస్‌ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, పొగరు కలయికే ఉగాది పచ్చడి ప్రత్యేకత అన్నారు. చైత్రమాసంలో నిర్వహించే ఉగాది ఎంతో ప్రత్యేకత ఉందన్నారు.మూగబోయిన కోకిల గొంతు సవరించుకొని కిలకిల రాగాలు చేసే ఈ ఉగాది ప్రకృతి రమణీయతకు చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు.మోడు వారిన చెట్లు చిగురించి పచ్చదనాన్ని పరిచే ఈ ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త మలుపు తిరగాలని ఆకాంక్షించారు. దేశ వ్యాప్తంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు ఆరంభం ఉగాది పర్వదినం కావడమే గొప్ప విషయమన్నారు. ప్రజలందరూ కరోనా తర్వాత ప్రస్తుతం కోలుకుంటున్న తరుణం లో ఉగాది వేడుకలను అత్యంత సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

పీహెచ్‌సీని సందర్శించిన జాతీయ వైద్యబృందం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రంలోని పీహెచ్‌సీని జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల(ఎన్‌క్యూఏఎస్) వైద్య బృందం సందర్శించింది. ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు, మంజూరు చేసిన



నిధులు, మందులు ప్రజలకు అందుతున్న తీరును పరిశీలించారు. ప్రజలకు అత్యంత సేవలు అందిస్తున్న ఆసుపత్రులను గుర్తించి ఉత్తమ పీహెచ్‌సీలుగా గుర్తించి ప్రోత్సాహకంగా జాతీయ నిధులు కేటాయించేందుకు పర్యటిస్తున్నాట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 22 పీహెచ్‌సీలు ఉండగా ఇప్పటికే 8 పీహెచ్‌సీలు ఎంపికైనట్లు బృందం ప్రతినిధులు హిమాచల్ ప్రదేశ్ కు చెందిన మాజీ వైద్యాధికారి అజయ్ కుమార్ గుప్తా, కేరళ రాష్ట్రానికి చెందిన వైద్యాధికారిణి విద్యా పీఎన్ తెలిపారు.ఆసుపత్రి ఆవరణ శుభ్రత, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని ప్రజలకు కల్పిస్తున్న వైద్య సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశా వర్కర్లు,హెల్త్ సూపర్వైజర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ బృందం వెంట డిప్యూటీ డిఎంహెచ్‌ఓ యశోద, ప్రోగ్రాం జిల్లా అధికారి సుమన్ కళ్యాణ్, జిల్లా ఫార్మసీ ఇన్‌చార్జి కె.శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ రీజ్వన్, డివిజనల్ వైద్యాధికారి వసంత కుమారి,స్థానిక వైద్య ఆసుపత్రి డాక్టర్లు శ్రీవాణి,జ్యోతి,జ్యోత్స్న ఉన్నారు.

సైకిల్‌యాత్రికుడు విజయగోపాలకృష్ణకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో ప్రశాంతంగా జీవించారని కోరుతూ కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా పరిధిలోని సింధూర్ పట్టణానికి చెందిన విజయ గోపాలకృష్ణ మార్చి 11 2022 సంవత్సరం నుండి సైకిల్ యాత్ర చేస్తున్నట్లు శిరిడి సాయిబాబా మందిరం దేవాలయం చైర్మెన్ త్రిపురమళ్ళ అంజయ్య, ప్రధానకార్యదర్శి కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు తెలిపారు.విజయ గోపాలకృష్ణ మంగళవారం హుజూర్



నగర్‌కు వచ్చిన విషయం తెలుసుకొని సాయిబాబా మందిరంలో ఆయన్ను ఘనంగా సన్మానించామన్నారు.ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా విజయ గోపాలకృష్ణ మాట్లాడుతూ తాను ఇప్పటివరకు మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్,ఢిల్లీ,పంజాబ్,హర్యానా, రాజస్థాన్, తమిళనాడు కేరళ,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటన పూర్తి చేశానన్నారు. హుజూర్‌నగర్ నుండి కోదాడ-విజయవాడ మీదుగా భద్రాచలం వెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వట్టికూటి శ్రీనివాస్, కేవీ.చలపతిరావు,పాల్గొన్నారు.

క్రమశిక్షణ గల నాయకుడు అప్పారివెంకటస్వామి

నవతెలంగాణ-సూర్యాపేట

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి క్రమశిక్షణ గల నాయకుడని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు అన్నారు.అప్పారి 22వ వర్ధంతి



సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యూటీఎఫ్ 1974 ఆగస్టు 10న ఏర్పడినప్పటి నుండి ప్రధాన కార్యదర్శిగా 25 ఏండ్ల పాటు పని చేశారన్నారు. క్రమశిక్షణ గల నాయకునిగా సంఘాన్ని నడిపారని కొనియాడారు.ఆర్థిక క్రమశిక్షణ ఉన్న నాయకునిగా గుర్తింపు పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, కె.అరుణభారతి, కోశాధికారి జి.వెంకటయ్య,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే.యాకయ్య, ఎస్‌కె.సయ్యద్,వీరారెడ్డి,బి.పాపిరెడ్డి, బి.ఆడం, డి.లాలు,డి.శ్రీనివాసాచారి, .రమేష్,ఎన్.సైదా, ఏలే.శీనయ్య, బి.ఆనంద్,చల్లా.వెంకటేశ్వర్లు, చంద్రు పాల్గొన్నారు.

మండల ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

చివ్వెంల :తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఉగాది వేడుకలు జరుపుకోవాలని ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, పొగరు కలయికే ఉగాది పచ్చడి ప్రత్యేకత అన్నారు. చైత్రమాసంలో నిర్వహించే ఉగాది ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. మూగబోయిన కోకిల గొంతు సవరించుకొని కిలకిల రాగాలు చేసే ఈ ఉగాది ప్రకృతి రమణీయతకు చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు.మోడు వారిన చెట్లు చిగురించి పచ్చదనాన్ని పరిచే ఈ ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త మలుపు తిరగాలని ఆకాంక్షించారు.దేశవ్యాప్తంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు ఆరంభం ఉగాది పర్వదినం కావడమే గొప్ప విషయమన్నారు. ప్రజలందరూ కరోనా తర్వాత ప్రస్తుతం కోలుకుంటున్న తరుణంలో ఉగాది వేడుకలను అత్యంత సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

పెండింగ్ ఉపకారవేతనాలు, ఫీజురీయాంబర్స్‌మెంట్ విడుదల చేయాలని భిక్షాటన

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం పెండింగులో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయాంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడలో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపి స్తుంద న్నారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని వెంటనే బకాయిలన్నింటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టులకు రూ.వేల కోట్లు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దే విద్యార్థులకు మాత్రం మొండి చేయి చూపిస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,శివాజీ, సాయి,గణేష్, మహేందర్, రామస్వామి, అభిరామ్, చిరంజీవి, రవి,కార్తీక్, సందీప్ విజయ్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



ఆలిండియా కాంగ్రెస్ జాతీయ ఆదివాసి కోఆర్డినేటర్‌గా కిషన్‌నాయక్

నవతెలంగాణ-దేవరకొండ

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ జాతీయ ఆదివాసి కోఆర్డినేటర్‌గా మరోసారి దేవరకొండకు చెందిన నేనావత్ కిషన్‌నాయక్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మంగళవారం మాట్లాడుతూ ఏఐసీసీ కమిటీ తన మీద నమ్మకంతో రెండోసారి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా నియమించినందున అధ్యక్షులకు, కమిటీ సభ్యులకు, దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

పోషణ పక్వాడలో భాగంగా మండలంలోని అడవిధేవులపల్లి, మొలకచర్ల గ్రామంలో మంగళవారం చిరుధాన్యాలతో వంటలు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో చిరుధాన్యాలు వాడాలని కెమికల్ లేకుండా ఆర్గానిక్ పంటలుగా లభించే ఈ చిరుధాన్యాలలో మానవ శరీర నిర్మాణానికి సరిపడా విటమిన్స్ మినరల్స్ పుష్కలంగా లభిస్తాయన్నారు. మన ఆరోగ్యానికి ఎంతో తోడ్పడతాయన్నారు. చిరుధాన్యాలను ప్రతిరోజూ జావగాను, రొట్టెలుగాను చేసుకొని ఆహారంగా తీసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గర్భిణులు, కిషోరబాలికలు, అంగన్‌వాడీ టీచర్స్ నారాయణమ్మ,శోభ, రమాదేవి, రేణుక పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ -చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని 3వ వార్డుకి చెందిన రొక్కం కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం మున్సిపల్ చైర్మెన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మెండే సైదులు, పొన్నం లక్ష్మయ్య, వరకాంతం నరేందర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి గంట శ్రీనివాస్ రెడ్డి,కోమటి రెడ్డి అమరేందర్ రెడ్డి, ఎలిమినేటి రవీందర్ రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది ఉత్సవాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణం చైతన్యనగర్‌లో గల శిష్య పాఠశాలలో మంగళవారం ఉగాది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి అలరించగ సెయింట్ జాన్స్, శిష్య పాఠశాలల చైర్మెన్ అల్లుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ఉగాది గురించి విద్యార్థులకు అవగహన కల్పించారు.తీపి, పులుపు, కారం, చేదు, వగరు, ఉప్పు షడ్రుచుల కలయికే జీవితం అన్నారు.ఉగాది పచ్చడి తయారీని పిల్లలకు వివరించి తెలుగు నెలలు సంవత్సరాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో అంజయాచారి, నాగరాజు, రమేష్, వసంతలక్ష్మి, పద్మావతి, భాగ్యరేఖ, స్వాతిప్రియ, ధనలక్ష్మి, భవాని, లక్ష్మి రక్షత, మప్రత, నాగమణి, అజీమ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ ఎస్‌ఐగా హరీశ్‌రెడ్డి

మర్రిగూడ :మర్రిగూడ ఎస్సైగా డి.హరీష్‌రెడ్డి సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరి ంచారు.మునుగోడు ఉపఎన్నికల సమయంలో ఈయన నాంపల్లి ఎస్సైగా విధులు నిర్వహించారు. నల్లగొండ ఎస్పీ అపూర్వరావు ఆదేశాల మేరకు ప్రస్తుతం వీఆర్ నుండి విధుల్లోకి చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కి ఇబ్బంది కలగకుండా ప్రతిఒక్కరూ సహకరిం చాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో మండల ఎస్సైగా విధులు నిర్వహించిన సైదాబాబు వీఆర్‌కు ఎటాచ్ అయ్యారు.



నిరక్ష్యరాస్యుల, నిరుద్యోగుల సర్వే

- ఎంజీ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు 15 నుండి 29 ఏండ్ల వయస్సు లో ఉన్న నిరక్ష్య రాస్యుల,నిరుద్యోగుల వివరాలనుజాతీయ సేవా పథకం మహాత్మ గాంధీ యూనివర్సిటీ అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సర్వే ద్వారా సేకరించి సబ్ మిట్ చేయాలని.మహాత్మ గాంధీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్.గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఎంజి యూనివర్సిటీలో మంగళవారం జాతీయ సేవా పథకం మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్వర్యంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించాల్సిన సర్వే పై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చి సర్వే నిర్వహించాల్సింది ఉందన్నారు. ప్రోగ్రాం అధికారులకు ఎస్ స్వామి , డా.కె ప్రేమ సాగర్ శిక్షణఇచ్చారు. ఈ



కార్యక్రమంలో ఓ యస్ డి టు వైస్ చాన్సలర్ అల్వాల రవి, యన్ యస్ యస్ కో ఆర్డినేటర్ డా పి. మద్దిలేటి , ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో 16 మంది గైర్హాజరు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలో ని చిన్న నారాయణపురం గ్రామ శివారులో గల సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో సోమవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 3వ రోజు మ్యాథ్స్ ఏ , బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షకు 16 మంది గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.రమ పేర్కొన్నారు. మొత్తం 258 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 246 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

పీవైఎల్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

దేశంకోసం 23 ఏండ్ల వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ యువకిశోరాలు షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ 92వ వర్థంతి సందర్భంగా దేశంలో మోడీ ఫాసిస్ట్ ప్రమాదాన్ని ఎండగడుతూ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించారని పీవై ఎల్ జిల్లా అధ్యక్షుడు అంబటి చిరంజీవి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో భగత్ సింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన జాతీయ విద్య విధానం రద్దు చేయాలని, విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బుడిగే శ్రీను, మామిడోజు వెంకన్న, గుగ్గిళ్ళ నాగరాజు మరియు పిట్టల అనిల్, యల్లముల సైదులు, పవన్ రాములు పాల్గొన్నారు.

పంతునాయక్ పార్థివదేహానికి నివాళులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తిరుమలగిరి (సాగర్) మండలం రంగుండ్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ధరావత్ పంతునాయక్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి పార్థివదేహానికి ఆలిండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షుడు రమావత్ మోహన్‌నాయక్ మంగళవారం సందర్శించి నివాళులర్పించారు.అనంతరం పంతు కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట ధరావత్ మంగ్తానాయక్, చందునాయక్, జవహర్ నాయక్, కిషన్‌నాయక్,ధరావత్ లచ్చిననాయక్,భానుచందర్‌నాయక్, రాజునాయక్, కమ్లిబాయ్,లలితాబాయ్,తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ- ఆలేరురూరల్

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ ద్వారా నిరుద్యోగులకు అన్యాయం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందులో భాగస్వామ్యుడని తెలుసుకొని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఉప్పాల జాంగిర్ ,నియోజకవర్గ అధ్యక్షులు వల్లూరి సుధాకర్ హాజరై వారు మాట్లాడుతూ పేపర్ లీకేజీ ద్వారా నిరుద్యోగులకు అన్యాయం చేసిన చైర్మన్ ను వెనకేసుకొస్తున్న బి ఆర్ఎస్ ప్రభుత్వానికి తొందర్లోనే రాష్ట్ర ప్రజలు బుద్ధి చెబుతారన్నారు నిరుద్యోగులకే మోసం చేసి వారి ప్రాణాలతో చెలగాటం ఆడటం సరికాదన్నారు నిరుద్యోగుల పక్షాన బహుజన సమాజ్ పార్టీ ఎప్పటికీ ఉంటుందని పేర్కొన్నారు అనంతరం టిఎస్పిఎస్సి కమిటీని రద్దుచేసి సిబిఐ విచారణ జరిపించాలని స్థానిక ఎమ్మార్వో రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ సంతోష, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీశైలం, ఆలేరు మండల అధ్యక్షులు సంగి నవీన్ ,జిల్లా మహిళా కన్వీనర్ లావణ్య ,మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్, నాయకులు జ్యోతి ,లలిత, బెన్నీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంలో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్షల జిల్లా కలెక్టర్ ప్రమేలాసపతి ఆకస్మికంగా హాజరైతానికి చేశారు. పరీక్షల నిర్వహిణ గదులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పురాతనమైన కళాశాల భవన గోడల స్లాబు పగుళ్లను పరిశీలన చేశారు . రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తానని కలెక్టర్ తెలిపారు. ఆమె వెంట తహసిల్దార్ రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లి గ్రామానికి చెందిన కొత్త శివ(21) రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయాలయ్యాయి.కొన్ని రోజులుగా హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు మంగళవారం కుటుంబ సభ్యులు తెలిపారు.ఈనెల18 శనివారం ఎర్రగండ్లపల్లి గ్రామ శివారులోని పూరేను గుట్ట మూలమలుపు వద్ద రెండు ఎదురెదురుగా బైక్‌లు ఢీకొనడంతో శివ తలకు తీవ్రగాయాలయ్యాయి.చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు గ్రామంలో విషాథ వాతావరణం నెలకొన్నది.శవ పంచనామా, కేసు నమోదు కోసం మర్రిగూడ పోలీసులు మంగళవారం ఉదయం గాంధీ ఆస్పత్రికి వెళ్లారు.

అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

గిరిజనులు, గిరిజనేతరులు గత దశాబ్దాలుగా పోడు భూములపై సాగు చేసుకుంటున్న వాటికి అటవీ హక్కు పత్రం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, గతంలో అనేక చోట్ల ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు తెలిపిన పోడు భూముల హక్కుల పోరాట నాయకులు పై అక్రమంగా ప్రభుత్వం బనాయించిన కేసులను ఎత్తివేయాలని పోరాట నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మంగళవారం నిడమనూర్ కోర్టుకు వాయిదా(పేసి)కి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజనులకు పోడు భూమి హక్కు తెలిపారు.రాష్ట్రంలో గ్రామపంచాయతీ వద్ద దరఖాస్తుదారులు చేసుకున్న వారందరికీ అటవీ హక్కు పత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోడుభూముల హక్కుల పోరాట రాష్ట్ర కన్వీనర్ మేరావత్ మునినాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ సక్రునాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్రా శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ జటావత్ లాలునాయక్, లంబాడీల ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్ కొర్రా విజయ్‌నాయక్, ఉపసర్పంచ్ పాతులోతు మునినాయక్,గిరిజన నాయకులు బిచ్చునాయక్, గుంజ అంజమ్మ, గుంజ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

శోభకృత్ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పంచాంగ సిద్ధాంత కర్త శతాధిక ప్రతిష్ట చార్యులు కళాప్రపూర్ణ శ్రీ బేథోజు సత్యనారాయణ శాస్త్రి భువనగిరి యాదాద్రి జిల్లా రామన్నపేట నిరునెముల గ్రామ వాస్తవ్యులు రూపొందించిన పంచాంగం మంగళవారం నార్కట్ పల్లి శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో స్థానిక సర్పంచ్ దూరిమెట్ల స్రవంతితో కలిసి దేవస్థాన వ్యవస్థాపకులు పెందోట సోము ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ శోభకృత్ నామ సంవత్సర పంచాగంవ్యాపార,ఉద్యోగ,వివాహ,శుభకార్యాలకు మంచి ముహూర్తం నిర్ణయం చేసుకునేందుకు పంచాంగం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , దేవాలయ చెర్మాన్ చొల్లేటి బ్రహ్మాచారి, సలహాదారులు చొక్కళ్ళ పుష్పగిరి, వైస్ చైర్మన్ గుంటాజూ రమేష్,,ప్రధాన కార్యదర్శి చోల్లేటి శ్రీనివాసచారి, టిఆర్ఎస్ నాయకులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ స్వామి దేవాలయ ధర్మకర్తలు బిక్షమాచారి, పిన్నోజు రామాచారి, కంచర్ల జానయ్య, ఉపేందర్రఆందోజు మహేందర్, గడగోజు సత్యనారాయణ,, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలి

- కలెక్టర్ పమేలాసత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడిన శాంతి సంఘ సమావేశంలో శాంతి సంఘ సభ్యులు, జిల్లా అధికారులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. వచ్చే రెండు రోజులలో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈద్గాలు, మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేటట్లు చూడాలని, ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే బాగు చేయాలని, వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సమస్యలు లేకుండా సరఫరాలో అంతరాయం ఉండరాదని ఆదేశించారు. గ్రామపంచాయతీలలో మసీదుల వద్ద తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండేలా జిల్లా పంచాయతీ అధికారి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఆలేరు నియోజకవర్గం సంబంధించి రెండు లక్షల రూపాయల నిధులు, 1000 గిఫ్ట్ ప్యాకెట్లు, భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 3 లక్షల రూపాయల నిధులు, 1500 గిఫ్ట్ ప్యాకెట్లు మంజూరయ్యాయని తెలిపారు.

కమిటీ సమావేశంలో పలువురు శాంతి సంఘ సభ్యులు రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రస్తావించారు. ఈ శాంతి సంఘ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు భూపాల్ రెడ్డి, కెవి ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకటరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, మునిసిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్, నాగలక్ష్మి, శాంతి సంఘం సభ్యులు బట్టు రామచంద్రయ్య, పోత్నక్ ప్రమోద్ కుమార్, తోట భానుప్రసాద్, బర్రె జహంగీర్, కొలుపుల అమరేందర్, దేవప్రసాదరావు, శ్రీనివాస్, ఎండి షరీఫ్, శ్రీశైలం, చంద్రశేఖర గౌడ్, అశోక్, రాజు, సిహెచ్‌అశోక్, అతహర్, ఇమ్రాన్ , శోభన్ బాబు, ఎండి వాసీం, రాజేందర్, అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు బెస్ట్ అవైలబుల్స్‌కి 2023 - 24 సంవత్సరానికి, ఒకటవ తరగతి డేస్ కాలర్ ఐదవ తరగతి రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చేర్చుటకు ఆసక్తి గల పాఠశాలల యజమాన్యం నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్ కులములు అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో కోరారు. పాఠశాల ప్రారంభం నుంచి ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండాలని, గత ఐదు సంవత్సరాలు నుంచి పదవ తరగతి వరకు 90శాతం పైన ఉత్తీర్ణులై ఉండాలి, ఉత్తీర్ణతల 50శాతం ప్రథమ శ్రేణి అందు ఉత్తీర్ణత కలిగి ఉండాలి, పాఠశాలలో అన్ని వస్తువులు కలిగి మౌలిక సదుపాయాలు కలిగి ఉండాలి, పాఠశాలల యజమాన్యం ఫీజు వివరాలు సమర్పించాలి, పాఠశాలలో బోధనా రుసుము సిబ్బంది నియామకం ప్రభుత్వ నియామకం ప్రకారం ఉండాలి, పాఠశాల సొంత భవనం కలిగి ఉండాలి, పైన తెలిపిన అర్హతలు ఉన్నవారు 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పూర్తి వివరాల కోసం జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంను సంప్రదించాలని కోరారు.

శర్బనాపురంలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ సిరిగిరి అనిత విద్యాసాగర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ..ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రియ, సూపర్వైజర్ లక్ష్మి ,ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్, ఏఎన్ఎం జయమ్మ ,ఆప్తమా లాజిస్ట్ మధు, డాటా ఎంట్రీ ఆఫీసర్ కళ్యాణి ,ఆశా వర్కర్స్ సుజాత ,లక్ష్మి ,కమల, విజయ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత శిబిరం ప్రారంభం

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ బ్రాంచి ఆలేరు వారు ఆర్థిక అక్షరాస్యత శిబిరం గ్రామపంచాయతీ ముందు మంగళవారం గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ గవ్వల నరసింహులు ప్రారంభించారు ..ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో బ్యాంకు సూపర్వైజర్ అనిల్ రెడ్డి ,స్టాపు అసిస్టెంట్ మాధవి, ఫ్లాక్స్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

క్యూ న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడి అప్రాజస్వామికమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వనికి వారధిగా ఉండి ప్రజలకోసం మాట్లాడుతుంటే క్యూ న్యూస్ పైన గుండాలతో దాడి చేయడం ఏంటని ప్రశ్నించారు, వెంటనే పోలీసులు దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

నిరుద్యోగులకు న్యాయం చేయాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహసీల్దార్ కార్యాలయాధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్, జిల్లా మహిళ కన్వీనర్ పసునది సంతోష, నియోజకవర్గ ఇన్‌చార్జి మొరిగాడి శ్రీశైలం ,నియోజకవర్గ మహిళ కన్వీనర్ లావణ్య , నవీన్, కార్తీక్, జ్యోతి, లలిత, బేన్ని తదితరులు పాల్గొన్నారు.

ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కరించాలిలి

-సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-గుండాల

ధరణి పోర్టల్ లో వ్యవసాయ భూముల విస్తీర్ణం హెచ్చుతగ్గుల రికార్డులను సవరించాలని సీపీఐ (ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేల సత్పతి గుండాల మండల పర్యటనకు వచ్చిన సంధర్భంగా ఆమెకు మద్దెపురం రాజు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 527లో 0.1800కు గాను 0.3050, సర్వేనెంబర్ 537లో 1.0300కు గాను 0.3050, సర్వేనెంబర్ 540లో 1.1700గాను 1.0700గా రికార్డులో తప్పులు దొర్లాయని వీటిని వెంటనే సరిచేయుటం కోసం స్థానిక రెవెన్యూశాఖ అధికారులను ఆదేశించాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకటోవాడు మెంబర్ రామిడి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో మంగళవారం చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మ భాస్కర్, రాముల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం లోని నర్సాపూర్ గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి సమక్షంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లో మంగళవారం చేరారు. .ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు నమిలి మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మ బీరప్ప, వీరేశం, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు వీధిలైట్ల నిర్వహణతో ... అంధకారంగా మారిన కిష్టాపురం

- నెలల తరబడి చీకటి మయంగా మారుతున్న వీధులు..
- రాత్రి సమయంలో బయటికి వెళ్ళేందుకు భయపడుతున్న గ్రామ ప్రజలు
- కాంట్రాక్టు పద్ధతి వద్దు -పాత పద్ధతిని కొనసాగించాలంటూ సర్పంచులు



నవతెలంగాణ -మునుగోడు

గ్రామాలలో వీధులలో వీధిలైటు పోయిన వెంటనే సర్పంచ్ సాబ్... వీధిలైటు పోయినది అనగానే వెంటనే వీధిలైటు వేసే పద్ధతి పోయినది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో వీధులకు వేసే వీధిలైట్లను ప్రజా ప్రతినిధులను వెయ్యికూడదని ఆదేశాలు జారీచేసి కాంట్రాక్ట్ పద్ధతికి అప్పజెప్పడంతో దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగిన పడిన తీరుగా కాంట్రాక్టు పద్ధతి ఉంది అని విమర్శలు వినిపిస్తున్నాయి. మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో రెండువేలపై చిలుక మంది ఉండగా ఆ గ్రామంలో మొత్తం 10 వార్డులున్నాయి . ఆ గ్రామంలో వీధులలో వీధిలైట్లు వెలగకపోవడంతో వీధులన్నీ అంధకారంగా మారి వీధులలోని ప్రజలు రాత్రి సమయాలలో ఇంటి నుండి బయటకు వెళ్లేందుకు భయాందోళనకు గురై గ్రామంలోని ప్రజలు ప్రజా ప్రతినిధుల వద్దకు వెళ్లగా సర్పంచులకు లైట్లు వేసే పవర్ లేకపోవడంతో గ్రామ ప్రజలకు సమాధానం చెప్పలేక సర్పంచ్ తల దాచుకునే పరిస్థితి ఏర్పడిందని సర్పంచులు వాపోతున్నారు . గతంలో లైట్ పోయిన వెంటనే సర్పంచ్ కు సమాచారం ఇస్తే వెంటనే వీధిలైట్ ఏర్పాటు చేసేది కానీ కాంట్రాక్ట్ పద్ధతితో వీధులలో లైట్లు పోయి నెలలు గడుస్తున్న పోయిన లైట్లు వేసే నాధుడు లేక ప్రజలు రాత్రి సమయాలలో తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు . కాలిపోయిన లైట్లను వేసేందుకు తెచ్చిన లైట్లు గ్రామపంచాయతీలో నెలల తరబడి మూలకు ఎదురుచూస్తున్నాయి . ఇప్పటికైనా ఉన్నతాధికారులు , ప్రజాప్రతినిధులు స్పందించి పాత పద్ధతిలో సర్పంచులకే వీధిలైట్లను వేసే పద్ధతిని కొనసాగించాలని సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు . కాంట్రాక్టర్ పద్ధతికి అప్పజెప్పడంతో వీధిలైటు పోయిన వెంటనే వెయ్యకుండా నెలల తరబడి వీధులని చీకటి మయంగా మారి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు . ఇప్పటికైనా పాత పద్ధతిని కొనసాగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సర్పంచులు హెచ్చరిస్తున్నారు.

లైట్లు ను వేయించడం సర్పంచులకే బాధ్యత ఇవ్వాలి

పేరు : నందిపాటి రాధా రమేష్ కిష్టాపురం సర్పంచ్



గ్రామాలలో వీధులలో వీధిలైట్లు పోయినప్పుడు వెంటనే వేసుకునేందుకు సర్పంచులకు బాధ్యతలు ఉన్నప్పుడు గ్రామాలలో వీధిలైట్ల సమస్య ఉండేది కాదు కానీ ఇటీవల వీధిలైటను వేసేందుకు కాంట్రాక్టర్లకు అప్పజెప్పడంతో గ్రామాలలో నెలల తరబడి నుండి వీధిలైట్లు రాకపోవడంతో గ్రామ ప్రజలు వీధిలైటు రావడంలేదని విధులలోకి వెళ్ళినప్పుడు అడిగిన ప్రజలకు సమాధానం చెప్పలేక తల దాచుకున్నంత పని అవుతుంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పాత పద్ధతిలో సర్పంచ్ లే లైట్ల ను వేసే పద్ధతి కి ఆదేశాలను ఇవ్వాలి .

యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్‌ను తరలిస్తే వందలాది మంది ఉపాధి కోల్పోతారు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదగిరి గుట్ట పట్టణ బస్టాండును తొలగిస్తే వందల మంది ఉపాధి కోల్పోతారని గుట్ట అఖిలపక్ష నాయకులు తెలిపారు.యాదగిరిగుట్ట పట్టణ బస్టాండును యధావిధిగా కొనసాగించాలని మంగళవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ,బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌లను కలిసి బస్టాండు ను తోలగించకుండా చూడాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా తరలించే ప్రయత్నం చేస్తున్నారని, పట్టణ బస్టాండ్ ఆధారంగా ప్రత్యక్షంగా పరోక్షంగా వందలాది కుటుంబాలు ఉపాధి పొందుతూ కుటుంబ పోషణ కొనసాగిస్తున్నారని తెలియజేశారు. 360 రోజులుగా కొండపైకి ఆటోలను అనుమతించాలని ఆందోళన చేస్తుర్నా ఆటో కార్మికుల సమస్యను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు,బిజెపి సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, సీపీఐ(ఎం(మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బట్టు సతీష్ రాజ్, ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు మంద శంకర్, బిజెపి పట్టణ అధ్యక్షులు భువనగిరి శ్యాంసుందర్, బండి అనిల్ కుమార్, బొజ్జ సాంబేష్ తదితరులు పాల్గొన్నారు.

హరిశంకర్‌గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సహకరించలని కోరుతూ నిర్మాణ కమిటీ సభ్యులు, సుదగాని ఫౌండేషన్ చైర్మెన్ , బీజేపీరాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్‌ని హైదరాబాద్ తార్నాక లోని ఆయన నివాసం వద్ద ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. కరపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సేవా సమితి కమిటీ అధ్యక్షులు మోరిగడి వెంకటేష్ గౌడ్, ,ఉపాధ్యక్షులు మంగలపల్లి నాగరాజు,ప్రధాన కార్యదర్శి పాశికంటి శ్రీనివాస్ ,కోశాధికారి అంబాల హరీష్ గౌడ్ ,కార్యవర్గ సభ్యులు సీస ప్రవీణ్ గౌడు తదితరలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూనిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ గ్రామస్తులు చేపట్టిన మంగళవారం ఆరవ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆందోళన చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, బంజారా సంఘం రాష్ట్ర నాయకులు గోపి నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ - రాజాపేట

రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 24వ రోజుకు చేరింది. ఈదీక్షకి ఉపసర్పంచ్ గంజిపాండు ,చల్లురిచిన్నపోచయ్య, చెన్నఅంజనేయులు, బండరిరాజు, వడ్లకొండనారాయణ, కలకుంట్లకొమురయ్య , గోళికిరణ్, కుందనపల్లిరాజు, కటకంనగేష్ ,కటకంగణేష్, గోట్టిపాములశ్రీనివాస్, చక్రాలకృష్ణమూర్తి గుర్రంసిద్దిరాములు , లెల్లెపాటిపాపిరెడ్డి సంఘీభావం ప్రకటించారు.

ఏప్రిల్ 5న చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

ఏప్రిల్ 5వ తేదీన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు కోరారు. మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలోపట్టణ కేంద్రంలోని పెద్దన్న భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తోన్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలన్నారు .స్వార్థ రాజకీయాల ప్రయోజనాల కోసం ప్రజల్లో మత విద్వేశాలను రెచ్చగొడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, రైతు సంఘం నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, నెలకంటి జంగయ్య, వసంత,, అంజి, నరసింహ, పాండు, రంగారెడ్డి, జనార్ధన్ రెడ్డి ,బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బల్దే సిద్ధిలింగంను మంగళవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఆయన్ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో యదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, కానుగు బాలరాజు గౌడ్, బహదురుపేట మాజీ మాజీ సర్పంచ్ కూళ్ల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణం ఆపాలి

సంస్థాన్ నారాయణపురం

మండలంలోని అల్లందేవిచెరువు గ్రామంలో ప్రాథమిక పాఠశాల స్థలం లో నిర్మించ తలపెట్టిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణాన్ని ఆపాలని కోరుతూ మంగళవారం ఆ గ్రామ అఖిలపక్ష పార్టీల నాయకులు ఎంపీడీవో రాములు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పాటశాల స్థలం లో గ్రామ పంచాయతీ కట్టడం ద్వారా పాఠశాల విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు సుర్వి రవి, గుండు లింగస్వామి, రాజు సుధాకర్, ఉప్పల పెల్లి బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.